ఆంధ్ర సచిత్ర వారపత్రిక

16-3-79
75 పైసలు




"కథ మారింది" లో
కె. విజయ


Add more
to your life
Drink
Nova Cola*
Nova-Cola
Artificially flavoured

ఆంధ్ర సచిత్ర వారపత్రిక


వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు :
[1938–1972]
శుక్రవారం : 16-3-'79
కాలయుక్తినామ సం. ఫాల్గుణ బ. [illegible]
సంపుటము 72 : సంచిక 27
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు నెలల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక - కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

✻ లోకం పోకడ ✻ ఊమెన్ ✻





ముఖచిత్రం

2—3—79 నాటి ఆంధ్ర సచిత్రవారపత్రిక మొదటి పేజీపై జయచిత్ర ముఖచిత్రం చాలా బాగుంది.

సి. హెచ్. సత్యనారాయణరావు, డోర్నకల్

* * *

23-2-79 పత్రికపై మా అభిమాన నటులు చంద్రమోహన్, జయసుధల ముఖచిత్రంగా వేసినందుకు ధన్యవాదాలు.

వీడే సత్యనారాయణ, తుందుర్రు.

* * *

23—2—79 పత్రికపై చంద్రమోహన్, జయసుధ ముఖచిత్రం చాలా బాగుంది 39వ పేజీలోని, కార్టూన్ చదివి నవ్వుకున్నాను.

ఏ. డి. రామకనకం, ఇనపుర్రు.

ధర్మపథం

23—2—79 పత్రికపై చంద్రమోహన్, జయసుధగార్ల ముఖచిత్రం నన్నెంతగానో ఆకర్షించింది. ధర్మపథంలో శివుని అష్టమూర్తుల గూర్చిన వివరణ తెలుసుకుని ఆనందించాను.

చొప్పరపు రాఘవరావు, కృష్ణాపురం.

సీరియల్

"జీవిత మాధుర్యం, కోడిగాడు" సీరియల్స్ రెండూ ఉత్కంఠభరితంగా ఉన్నాయి. కథ మేము ఊహించని రీతిలో అనేక మలుపులు తిరుగుతోంది. ముఖ్యంగా "ఎవరు ధన్యజీవి" కథ విచిత్రంతో ఆకర్షించింది. బొమ్మల మహాభారతం, కార్టూన్స్ హైలైట్.

వై. సోమసుందర్రావు, డోర్నకల్.

కథలు

23-2-79 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించిన ముద్దంసెట్టి హనుమంతరావు వ్రాసిన "నీతిలేనికథ" చాలా బాగుంది. ధర్మపథం పత్రికకు హైలైట్.

బందా సత్యవతి కనకలింగేశ్వరరావు, పెదపాడు

వసంతా నీ పేరేమిటి?

9-3-79 సంచికలో ప్రచురితమైన కథ "వసంతా నీ పేరేమిటి?" రచయిత శ్రీ మైనంపాటి భాస్కర్ అని పాఠకులు గమనించ కోరుతాము. సం॥

(గత సంచిక తరువాయి)

4

కోతిగాడు

సీరియల్.....

కె. రామలక్ష్మి

ఊరంతా కోలాహలంగా ఉంది. చెవిన్యూ అధికార్లు వస్తున్నారని! "వస్తే?" అర్థంకాక అడిగింది బాబాని. "ఇక పది రోజుల తరువాత చూడు తల్లీ! ఈ వూరు తగువులు" నవ్వుతూ అన్నాడు. "కోటిగాడిప్పుడు ఏమంటున్నాడు బాబా?" ఇందిర గొంతులో ఆనందం ధ్వనించింది.

నిజమేమరి. ఆరోజు విసురుగా వెళ్ళిపోయిన కోటిగాడిలో ఓ రకం రాక్షసత్వం తలెత్తింది. వాడికి వాడి కూడా వున్న కుక్కపిల్ల మీద కూడా కసి పెరిగింది ఒక్కతన్ను తన్ని అది కుయ్యో కుయ్యోమని దూరంగా పారిపోతుంటే, అలా దాని కేసే చూస్తూ కూర్చునేవాడు. తల్లి మాట వినడానికి ఒళ్ళు మంట. తండ్రి కంట పడకుండా తిరుగుతున్నాడు.

"ఏరా కోటీ! నాతో కూడా మాట్లాడవా?" అని మాలక్ష్మి మాట్లాడినా వాడికి ఆనందంగా లేదు.

"నువ్వు స్కూలుకి రాకపోతేనేంరా! నేను నీ కన్నీ చెప్తున్నాను కద-అందుకే కద స్కూలుకి మానకుండా వెడుతున్నాను! కోటీ-! అమ్మకి చెప్పకుడురా. ఏదేదో చెప్పి కోటిగాణ్ణి ప్రసన్నుణ్ణి చేయాలని ఇదివరకటి కోటిలా "అమ్మాయిగారూ చూడండి" అంటూ అతి ఉత్సాహంతో వుండే కోటిని చూడాలని మాలక్ష్మిపడే తాపత్రయం కాస్తా వృథా అయిపోతునే వుంది.

"అమ్మాయిగారూ! కోపం వచ్చిందా? నేనేంచేశాను? చెప్పండి! అన్నీ చేశాక బడికెళ్ళ కూడదా?"

"మరి అమ్మకి యిష్టంలేదు కద! మీ అమ్మా నాన్నా కూడా వద్దంటూన్నారు కద" అమాయకంగా అడిగింది మాలక్ష్మి.

"బాబా అమ్మా వద్దంటే పెదబాబుగారు కోప్పడి పంపించాలంట, నాలాంటి వాళ్ళని బడికి. మరి!" విసుగ్గా అన్నాడు.

"పోనీలెద్దూ! హాయిగా పిచ్చిగూళ్ళు కట్టు. నేను లాయిలం తెస్తాను యింటి నుంచి. ఏం!" అని మాట మార్చేసింది మహాలక్ష్మి. పిచ్చిగూళ్ళు కడుతున్నాడు కోటి, కానీ ఆటయిపోయాక అమ్మాయి గారు సరదాగా తొక్కేస్తే, తొక్కేస్తే అంటే, వద్దు-వద్దు అని ప్రాధేయ పడేవాడు. కాని ఇప్పుడు కసిగా తనే తొక్కేస్తున్నాడు! కొన్ని సమయాల్లో కోటిగాడిని చూస్తే మాలక్ష్మికి భయం వేసేది.

కంటికి ఆనకుండావున్న కోటిని ఓ రోజు బాబా పట్టుకొచ్చాడు బలవంతాన. ఇందిర వాడికి అన్నం పెట్టింది. "నిజంగానే చదువుకుంటావా! స్కూలుకి వద్దు. నా దగ్గిర కూర్చొని చదువుకో" అంది ఆప్యాయంగా.

కోటిగాడి కళ్ళు ఇందిరని ముందు చాలా అనుమానంగా చూశాయి. టీచరమ్మ కళ్ళలో మెరుస్తున్న ఆత్మీయత అభిమానం వాణ్ణి కట్టి పడేశాయి. "నిజంగానా టీచరమ్మా! నాకు నిజంగా చదువు చెప్తారా? వీరు వద్దన్నా చెప్తారా?" అనుమానం యింకా పట్టి పీడిస్తుండగా అడిగాడు... వాడికి నమ్మశక్యం కావడంలేదు.

ఇందిర వాడి చెయితీసి వాడి అరచేతిలో తన చేయి వుంచుతూ- "ఒట్టు! నువ్వు కష్టపడి చదువుకుంటే నేను చెప్తాను కోటీ! పుస్తకాలు తెప్పించి చదువు చెప్తాను. సరేనా?" అంది.

అరచేతిలో వున్న ఇందిర చేతిని కళ్ళకద్దుకున్నాడు కోటి. "మీ మీద ఒట్టు టీచరమ్మా! నేను చదువుకుంటాను మీరు గర్వపడేలా చదువుకుంటాను. టీచరమ్మా... యీ ఛీ కొట్టినవాళ్ళే ముక్కు మీద వేలేసుకునేలా చదువుకుంటాను." ఆవేశంగా అంటూన్న వాడి చెంప మీద ఓటి పడేస్తూ నవ్వింది ఇందిర.

"సరే! నీ పనంతా అయ్యేక, దీపాలు పెట్టాక రా! నీ యిష్టం వచ్చినంత సేపు ఓపిక వున్నంత సేపు చదువుకుందాం. తరవాత బాబా సాయం వుంటాడు-యింటికి పోదువుగాని. సరేనా?" అడిగింది.

ఇక బదులు చెప్పేదాకా ఆగలేదు కోటిగాడు. ఒకటికి పదిసార్లు టీచరుకి దండాలు పెట్టి పరుగెత్తాడు - మాలక్ష్మి కీవార్త చెప్పడానికి.

"నిజంగానే టీచరు మంచివారు. కాని కోటీ! రోజూ కృష్ణుడు మా మయ్యనాన్నారికి చాడీలు చెప్తున్నాడు."

"ఏం? ఎందుకని? టీచరమ్మ ఏం చేసిందని?" కోపంగా అడిగాడు కోటి.

"నీకు బుర్రలేదు. కృష్ణుడు మామయ్యకి తన మాట విననివాళ్ళంటే ఒళ్ళుమంట! టీచరమ్మ, కృష్ణుడి మామయ్య ముఖం మీద తలుపు మూసేశారట. అందుకే అయివుంటుంది చాడీలు; అమ్మా పక్కింటి పిన్నిగారు, పూజారి చిన్నాన్నగారి పిన్నిగారూ, అంతా టీచరమ్మ పైనే దేనన కో.

జరిగినకథ 4: అగ్రహారం కరణం కూతురు మహాలక్ష్మి, వెట్టివాడి కొడుకు కోటిగాడు చిన్నతనం నుంచే కలిసిమెలిసి తిరుగుతూంటారు. ఓనాడు మహాలక్ష్మి బలవంతం మీద ఆమెకు ఎంగిలి పెడుతున్న కోటిగాడిని చావబాదుతాడు కరణం. ఆయన బావమరిది కృష్ణుడు పంతులమ్మలను వేధిస్తూంటాడు. క్రొత్తగా ఆ వూరికి పంతులమ్మగా వచ్చిన ఇందిరను కృష్ణ బలవంతం చేయబోగా, కోటిగాడు పరోక్షంగా కాపాడుతాడు. తనకు తోడుగా ఉండటానికి బాబాను పంపిన కోటిగాడిని, బడిలోచేరి చదువుకోమంటుంది ఇందిర. ఊరి పెద్దల ఎరంకుశత్వానికి బలి కాకుండా హరిజన వాడలోని పిల్లలకు చదువు చెప్పడానికే ఇందిర నిశ్చయించుకుంటుంది.

అయినా ఆడమ్ముండలేం చేస్తారు అంటారు వాన్నారు!'' ఏంచేయలో తోచక అంది.

''తప్పు. అలా అనకూడదు. టీచరమ్మ అందరాడాళ్ళ లాంటి దేకాదు అమ్మాయి గోరూ! చాలా మంచిది. మా అమ్మే గొప్ప అనుకునే వాణ్ణి. కానీ, యిప్పుడు అమ్మ కన్నా గొప్పది అమ్మ అమ్మాయిగోరూ! చూడండి. నేను చదువుకుంటాను — చినబొట్నన్నా చదువుచెప్తారంట టీచరమ్మ'' సగర్వంగా యీ వార్త మాలక్ష్మి చెవిని వేశాడు కోటి.

''భలే! నీకే లెక్కలొస్తే నాకు చేసి పెడ్తావు'' అంది మాలక్ష్మి.

''ఎవరేవారండీ! నే చేస్తే మీకెలా? మీరే నేర్చుకోవాలి'' నవ్వుతూ అన్నాడు.

''ఎందుకూ! చాకలిపద్దు వేయడం వస్తే చాలట అమ్మ అంది.''

ఆశ్చర్యపోయింది —అయితే ఆ చీకటి వెల్గుల కలయికలో చెట్టుకింద కూర్చొని — ఏ తేడాలూ తెలియని ఆ పసివాళ్ళను చూసి, ఆకాశంలోకి చూపు సారించాడు — అప్పుడే సాయంత్రం నమాజ్ చేసుకోవడం కోసం పైబట్ట నేలమీద పరచి మోకాలిని బలవంతాన వాడిచి, పూత గడ్డని నేలమీదికి వాల్చేస్తున్న అహమ్మద్ బాబా. అతని ప్రార్థన ఆ పిల్లల భవిష్యత్తు కోసం. ''అల్లా! వీళ్ళకి అండగా నిలు! వాళ్ళ జీవితంలో ఆనందం చిలుకు'' అని ప్రార్థించాడు.

రోజూ చీకటివేళ అతి ఉత్సాహంగా పారిపోతున్న కొడుకుని గమనించక పోలేదు సూరాలు. వాడిని పట్టించుకోకుండా వదిలేస్తే — జరిగినవన్నీ వాడే మరిచిపోతాడు అనుకుందా అమాయకురాలు. కాని తిండికి రాకపోవడం, ఒకప్పుడు నిద్రకి కూడా రాకపోవడం చూసి యింకా కోపం పోలేదుకాబోలు అని నవ్వుకునేది. అయినా క్షణం సేపు కూర్చుని, స్వంత గోడు కలబోసుకునే అదను ఆ మొగుడూ పెళ్ళాలకి దొరకడం లేదు. వెంకన్న అంత పని ఒత్తిడిలో ఉన్నాడు.

బుడ్డి దీపం చిమ్నీ స్వచ్ఛంగా తుడిచింది ఇందిర. వెలిగించింది. చిరుచాప పరిచింది. ''మఠం వేసుకుని కూర్చోవాలి. ఇలా అడ్డ కాళ్ళు వేసుకోకూడదు'' అంటూ కోటిగాడిని తిన్నగా కూర్చోబెట్టి ''చూడు కోటీ! దీపానికి దండం పెట్టు. చీకటిని తొలగించి నీ జీవితంలో వెల్గుని ప్రసాదించే దీపం అనుకో యిది.'' ఎంతో భక్తితో కళ్ళు మూసుకుని చేతులు జోడించి నమస్కరించాడు. ఆ చీకట్లో ఆ జ్యోతి వాడికి ఆశాజ్యోతిలాగా సర్వత్రా వ్యాపించినట్టు కన్పించింది.

''కోటీ! గురువు దేవునితో సమానం. నిస్వార్థానికి చిహ్నం టీచరు. తనకు తెలిసిన విజ్ఞాన సంపదని దాచుకోక, వీలైనంత మందికి పంచాలన్న తాపత్రయం కలవాళ్ళే గురువులు. నమస్కరించు!'' అంది. మళ్ళీ కళ్ళు మూసుకుని నమస్కరించాడు కోటిగాడు. వాడి చెవుల్లో సముద్రపు హోరు లాగా వినిపిస్తున్నాయి టీచరమ్మ మాటలు. అదృశ్యంగా ఉన్న ఏదో దేవతామూర్తి తనకి అభయహస్తం యిస్తున్నట్టనిపించింది.

''కోటి చదువంటే అక్షరాలేకాదు. విజ్ఞాన సముపార్జన విజ్ఞానం గడ్డిగా చదవడంవల్ల రాదు. అందుకే నీతికి పుస్తకాలు చదువుతాం. లోకజ్ఞానం కోసం మహామహులను గురించి తెలుసుకుంటాం. ఇది మంచిదని తోచి నిన్ను [illegible]తున్నాను కోటీ! నువ్వెప్పుడూ ధర్మం దారి నుండి తప్పిపోకు. జీవితం, ఈ [illegible] న్యాయం అంటూ భగవంతుడు ప్రసాదించిన వరాలు. వీటిని జాగ్రత్తగా వాడుకోవాలి. మంచికి వాడుకోవాలి. ఎదుటి వాడికి మేలు చేయడానికి, ఆపదలో వున్నవాడిని ఆదుకోడానికి, మూర్ఖుని కళ్ళు తెరిపించడానికి — వాడాలి. ఓసారి చేయి జారిన కాలం యిక మళ్ళీ కలిసిరాదు కోటీ! అందుకే మంచి చేయడానికి త్వరపడాలి కోటీ- ఇంక'' పక్కనే కూర్చుంటూ పలక వాడి చేతికి అందించి బలపం తనూ అందుకుని వాడి చేతిలో పెట్టి ''ఏదీ! నాతో పాటు అంటూ రాయి-'' నల్లని కొత్త పలకమీద తెల్లని బలపంతో ''ఓం నమః శివాయ సిద్ధం నమః'' అని రాయించింది. కోటిగాడికి ఒళ్ళు జలదరించింది తొలిసారి అక్షరాలు రాయడానికి, బలపం కదిలించినప్పుడు. అటు మాలక్ష్మి దగ్గర తలకిందులుగా జరుగుతున్న



చదువుతో ఆనందం లేదు. కానీ ఈ అను
భవంలో— ఏదో దైవ సాక్షాత్కారం కలిగి
నంత ఆనందం కనిపించింది— వాడి పసి
గుండెలో కొత్త అనుభూతి ప్రవేశించింది.

అలా ప్రారంభం అయింది వాడి చదువు.

రోజుకి రోజు వాడి శ్రద్ధ పెరిగింది. మనసుంటే అదే వస్తుందన్న చిన్న సత్యాన్ని నిజంచేసి చూపుతున్నాడు— వాడు. అక్షరాలు, మాటలు కూడా గుర్తుపట్టడం నేర్చుకున్న కోటిగాడికి రాయడం నేర్చుకోడం చాలా సులభమైంది. వాడి ఉత్సాహం, వాడి వేగం ఇందిర నమ్మకాన్ని మరీ శక్తివంతం చేస్తున్నాయి. రోజూ వాడికి పాఠంతోపాటు పురాణాల్లోని, కావ్యాల్లోని మంచి నీతి కథలు, మానవ వ్యక్తిత్వాన్ని, మానసిక ఔన్నత్యాన్ని చాటిచెప్పే మహాపురుషుల జీవిత కథలు చెప్పడం ప్రారంభించింది— ఆ పేటపి పిండిన గదిలో దీపం ముందు కూర్చుని ఇందిర చెప్పే పాఠాలు శ్రద్ధగా వినడం, నేర్చుకోడంకాదు— కోటిగాడికి ఇందిర-ఆమె చెప్పే మహాపురుషుల రూపం దాల్చి కూర్చుంది - అనిపించేది. తాచులా రెప్ప వాల్చకుండా తను ఏం చెబితే ప్రతి మాటా శ్రద్ధగా వింటూంటే, వాడి ముఖంలో వెలిగిపోతూంటున్న ఉత్సుకత ఇందిరను కలచివేసేది. చిన్నికృష్ణుని లీలల్ని, వాటి వెనకవున్న నీతుల్ని వింటున్న కోటిగాడామెకి ఊహల్లో చిన్ని కృష్ణుడి లాగే కన్పించేవాడు.

'కోటిగాడిని అతిగా ఆకర్షించిన కథ హరిశ్చంద్రుడి కథ. ఇందిర చెప్పే తీరులో దన్ని వాడు మరిచిపోలేనట్లు చేసింది. ఏపని చేస్తున్నా, అప్పుడప్పుడు వాడికి హరిశ్చంద్రుడు గుర్తుకొచ్చి— "ఎలా వుండ వాడన్నా ఒక్కసారైనా అబద్ధం ఆడకుండా" అనిపించేది. తను నేర్చుకున్నది మాలక్ష్మికి చెప్తే, ఆమె వింత పడేది. "ఇవి మా కెందుకు చెప్పరూ టీచర్", అని ఎదురు ప్రశ్న అడిగేది.


మీలాంటి వాళ్ళకి అమ్మలూ, నాన్నలూ చాలా కథలు చెప్తారంట— నాకు అమ్మ ఉన్నా చెప్పలేదు కదా! నాన్న ఉన్నా ఆడితే ఋషి తెలియదు కదా! "అందుకే అందరికీ తీరా కోప టీచరంటే, అందుకే నేను చెప్తున్నాను నీకు" అని చెప్పారు టీచరమ్మ.

"అమ్మగారూ! టీచరమ్మ దేవుడమ్మ కదమ్మా?"

"కాని కృష్ణుడు మామయ్యకి అప్పలిష్టం లేదురా కోటీ ఈ వేలాం తరవాత పంపేస్తారట." బాధగా అంది మాలక్ష్మి

"నేనూ వెళ్ళిపోతానమ్మా టీచరమ్మ వెళ్ళిపోతే" "అయినా వెళ్ళటు టీచరమ్మ" చాలా ధృఢంగా చెప్పాడు కోటిగాడు. గాలి పటాలు, గోళీలు మూలపడ్డాయి. కబుర్లన్నీ కథలుగా మారాయి కోటిగాడికి. వాడికి ధ్యాస ఒక్కటే— చదువు. చదువు, చదువు. ఉదయం లేచింది మొదలు తిరిగి రాత్రి టీచరు ముందు కూర్చునేదాకా వాడికి అదే ధ్యాస.

"ఏమిటే సూకాలూ! నీ కొడుక్కి మందకొడి పెరిగింది? మాటా పలుకూ లేదు — ఏ పని చెప్తే అది-చేస్తున్నాడు తిట్టినా తలెత్తి చూడ్డంలేదు. బాగా బుద్ధి చెప్పినట్టున్నావు ? మంచి పాలేరవుతాడు."



మెచ్చుకుంటున్న కరణంగారి భార్యకేసి కన్నార్పకుండా చూస్తూ నిలబడి పోయాడు కోటి.

"పోరా కోటీ! అలా వెర్రిబొమ్మలా నిలబడి పోయవేంటీ! బాబుకి సాయంచెయ్యి. రేపటికి వేలాలపాట కదా!" హెచ్చరించింది సూకాలు ఆ మాపులో ఏదో తీవ్రత దాన్ని భయపెట్టి—కొడుకుని అక్కణ్ణుంచి తరిమేసేలా చేసింది

"మాటలు దండుగ, పని చేయాలి. చేసి చూపించాలిరా కోటీ!" అని ఇందిర టీచర్ మాటలు వాడి మీద బాగా పని చేశాయి. అందులోనూ గాంధీగారు సత్యాగ్రహం కథలు విని వాడి ఒళ్ళు పులకరించింది.

"అయ్యబాబోయ్! ఇలా అంటే నేసి మా వూళ్ళో ఓ సారి కొట్టించేసారమ్మా! అంతా ఒప్పేసుకన్నాట్ట. చెయ్యాలిసింది కూడ!" ఇంతగా చెప్పాడొకరోజు కోటి.

"అదే వాళ్ళకి కావలసిందిరా. ఒడు

కడాలి. భయపడ్డ మనిషిని వీలా కావలిస్తే అలా తిప్పుకోవచ్చు. వాళ్ళ పబ్బం గడుపుకో వచ్చు అందుకే హింసించినా తిరిగి హింసించకపోడం గొప్ప. ఎదుటివారిలో కోరిన మార్పు అప్పుడే వస్తుంది" అంటూ గాంధీ సత్యాగ్రహం అహింసా లక్ష్యాలని గురించి చేనేత ఖద్దర్ బట్టల గురించి చెప్పింది. "టీచరమ్మా! నాకు చరఖా నేర్పిస్తారా?" నెమ్మదిగా అడిగాడు.

"తప్పకుండారా! చాలా సులభం. అయితే ఒకటి మాటివ్వాలి" అడిగింది నవ్వుతూ ఇందిర.

"నా ప్రాణం ఇవ్వమన్నా మీకోసం ఆనందంగా ఇచ్చేస్తాను టీచరమ్మా" అన్నాడు.

"అక్కర్లేదులే నేనేం యముణ్ణి కాదు- ప్రాణం తీసుకోడానికని... కావలసినంత నూలు తీశాక ఖద్దరు కట్టుకుంటానని మాటివ్వు" అంది.

"నా తల్లి అంటే నాకెంతో యిష్టం టీచరమ్మా! అంతకంటే యిష్టం మీ మాటంటే. మీమీద ఒట్టు. నేను యికమీదట ఖద్దర్ కట్టుకుంటాను. రోజూ నూలు తీసి దానితో నేసినది కట్టుకుంటాను.

"మంచిదిరా కోటీ! ఖద్దరు గొప్పకి కాదురా కట్టుకోవడం అది నిలబెట్టే బడుగు జీవులకు ప్రోత్సాహం కల్గిస్తుంది. ఎవరి మీదా ఆధారపడకుండా బతికే ధైర్యాన్నిస్తుందిరా- నూలు తీయడం. నీకూ నేర్పిస్తాను. నీకు నేనే చరఖా ఇస్తాను" అంది ఇందిర.

ఇవి తెలియని కరణంగారి భార్య, కోటిగాడు దారిలోకి వచ్చాడు. అనుకోడంలో ఆశ్చర్యం లేదు. మానసికమైన పరిణామాలకు గురి అవుతున్నప్పుడు ముఖ్యంగా యువజనులలో ఒక రకం తిరుగుబాటుతనం, ఒక రకం మొండితనం ఏర్పడతాయని, ఆ చాదస్తపు తల్లికి తెలియదు. చెప్పినా అర్థం చేసుకోలేనంత మూర్ఖత్వం - కళ్ళు కప్పింది.

కోటిగాడిలో వచ్చిన మార్పుకి - తల్లి తండ్రి కంటే అహమ్మద్ బాబా ఎక్కువ ఆనందించాడు. 'బేటీ! నీకృషి బూడిదలో పోసిన పన్నీరు కాదమ్మా! చూడు కోటీ మనిషి గర్వపడేలా తయారవుతాడు. నా అనే వాళ్ళు ఎవరూ లేని ఈ బాబా అది చూసి

కోటిగాడు

గాని కళ్ళు మూయడమ్మా! నిజం! ఇది అల్లా ఆదేశం ఈ పల్లెకి గుండె వుంది తల్లీ! కాని దాన్ని తొక్కి అణచి వేశారు. అదిప్పుడే కోటిగాడిలో నెమ్మదిగా కొట్టుకోవడం ప్రారంభించింది- యిదిక ఆగదమ్మా... కొట్టుకోనీ! కొత్త రక్తం ప్రవాహానికి గుండె అంచులు చిట్లేలాగ కొట్టుకోనీ తల్లీ... నువ్వు చల్లగా నవ్వి కాలాలు యిక్కడే వుండి- చూడాలి కొత్త వెలుగు" నడుంవాలుస్తూ గొణుగుతున్న

అంతే తేడా!

— నాగభైరవ

ఖైదీ
జైలు గోడల ఎత్తుల్ని
జైలు కప్పు చరిత్రల్ని
పరిశీలిస్తున్నాడు—
నేను
నీ తనూ సౌకుమార్యాన్ని
నీ మనో సౌందర్యాన్ని
పరిస్తున్నాను —
అతడు ఎగిరిపోవాలని
నేను ఎగరేసుకపోవాలని.

బాబా మాటలకి నవ్వుకుంటూ లోపలి గదిలో తన మంచంపై నడుంవాల్చింది. అప్పటికే చాలా పొద్దుపోయింది.

* * *

చెవుల దగ్గిర కోడి ఉలిక్కిపడి కూయడంతో కోటిగాడు లేచి కూర్చున్నాడు. మరిక నిద్ర పట్టలేదు వాడికి. బాబు రాత్రి యింటికొచ్చినట్టు కనిపించలేదు వాడికి. గోడకి జేరబడి నిద్రకొరిగి కనిపించిందితల్లి. నెమ్మదిగా లేచి, మూల కన్పించిన చిన్న చెరుకు ముక్క చేత్తో అందుకుని- చెరువు కేసి దౌడు తీశాడు కోటి!

చల్లనిగాలి సూదుల్లాగుచ్చుకుంటూంది. సన్నని తుంపర కూడా పడుతోంది. విసురుతున్న క్రాపింగుని కూడా సరిచేసుకోకుండా గాలిలాగానే దూసుకుపోయాడు తన నిద్ర గన్నేరు చెట్టు దగ్గరకు. చెట్టు ఎక్కి కూర్చుని చెరుకుగడ నవులుతూ అంతా కలయచూశాడు- చెరువు దగ్గిర ఆడంగుల అలికిడి లేదు. అప్పుడు చీకటి యింకా చిక్కగా కనిపించడం మొదలు పెట్టింది వాడికి "అమ్మో! దెయ్యాలు తిరిగేవేమో!" అన్న తలపు రాగానే ఆ చలిలో సన్నని తుంపరలో కూడా చెమటలు పోయడం మొదలు పెట్టింది వాడికి.. కిందికి దిగి పరుగెట్టాలంటే పిరికితనం ఆవహించింది కూర్చోలేడు. దిగి పోలేడు. టీచరమ్మ చెప్పిన దేవుడి పద్యం ఏదైనా జ్ఞాపకం వస్తుందేమోనని చూశాడు.

"ఊహూం. ! సమయానికి బుర్ర ఖాళీగా తోచింది వాడికి చెరుకుగడ తినాలని లేదు. కానీ, ఏదో ఒకటి చేయకపోతే ఏడుస్తానేమో" అని నమలడం మొదలు పెట్టాడు. "భయపడితేనే పిరికితనం వస్తుంది కోటీ! భయపడకూడదు" టీచరమ్మ చెప్తున్నట్టుంది కాస్త ధైర్యం చిక్కబట్టి కూర్చున్నాడు. "ఛ- యిక యిలారాను. నేను చిన్నపిల్లాడ్ని కాదుకద" అని మనసులోనే బుద్ధి చెప్పుకున్నాడు. నేనిలా భయపడిన కథలే చిలవలూ పలవలూ చేర్చి అమ్మాయిగారికి చెప్తేనా, మాలక్ష్మి ముఖం తల్చుకుని వాడికి నవ్వొచ్చింది. "వద్దు కోటీ! నాకు భయం! చెప్పకు" అంటూ ఒణికిపోతాది అమ్మాయిగారు- అనుకున్నాడు.

దూరంలో ఏదో అలికిడి వినిపించి కూడ కట్టుకున్న ధైర్యం కాస్త సడలిపోవడం ప్రారంభించింది—

"బాబోయ్! దొంగలా?" లోపల్లోపల ప్రశ్నించుకున్నాడు. పట్టుతప్పి కిందపడేలా వాడికి తెలియకుండానే ఒణికిపోతున్నాడు- వాడి భయాన్ని నిజం చేస్తూ ఓ నలుగురైదుగురు ఏవేవో మోసుకొస్తూ కనిపించారు- దూరంలో. వాళ్ళలో పోలిసూమని అంత దూరం నుంచే గుర్తుపట్టాడు కోటిగాడు.

కాని వాళ్ళెవరూ చుట్టుపక్కలు చూసే స్థితిలో లేరు. ఒళ్ళు తెలియనట్టు, గాలిలో తేలిపోతూన్నట్టు, తాగి ఊగులాడుతూ వస్తున్నట్టున్నారు.

"వినరండిరా వచ్చినోడ్ని!" ఎవరో కొప్పరించారు.

"చావనితకబోడివినాంగద హొగ్గేస్తే?" ఇంకెవరో సలహా పారేశారు.

"అయ్య బాబోయ్! వాడికి తెలిసొస్తే మన్నిమ్మిస్తాడా - మునసబుగారి పార్టీకి

కోటిగాడు

పారెండి" హెచ్చరించాడు మళ్ళీ మొదటి పెద్దమనిషి.

ఒళ్ళు తెలియని స్థితిలో పడున్నవాడిని కాళ్ళు ఒకడూ, చేతులొకళ్ళూ పట్టి "ఏదవ చచ్చినోడా! తాగేసి బేరాలు చేస్తా వంటరా! బెదిరిస్తావా? యిప్పుడు బెదిరించు—" వూపి వూపి చెరువులోకి విసిరారు. దబ్బున చప్పుడైంది.

వస్తున్న అరుపుని చేత్తో గట్టిగా నొక్కేసుకున్నాడు కోటిగాడు. వాడి ముఖం నుంచి చెమట ధారలుగా కారుతోంది. కళ్ళు భయంతో విప్పారి వున్నాయి.

నీళ్లలో పడ్డ వ్యక్తి రెండు మూడుసార్లు పైకి తేలాడు. చేతులెత్తి తప తప కొట్టుకున్నాడు. కానీ ఒంటిమీద తెలివి వుంటే కద రక్షించండని అరవడానికి! వాడు కొట్టుకోడం మానేశాడు. కాస్సేపు కనిపించనూ లేదు.

"ఆ మడంతా నాచేలే! రెండు పూట లవుద్ది బయట పడ్డానికి - మన పని అయిపోతాది కద ఆలోగ. పదండి." అంటూ అంతా అటు తిరిగారో లేదో, చెట్టుమీది నుంచి దబ్బున కిందకురికి — మరి వెనక్కి తిరిగి చూడకుండా పరుగు లంకించుకున్నాడు కోటిగాడు.

"ఎవడ్రా అదీ?" అన్న కేకతోపాటు ఎవరో పరుగెత్తి రావడం వినిపించింది కాని, ఇక అటు చూసే ధైర్యం లేదు కోటిగాడికి.

"ఏ చచ్చినోడో, మన్ని గుర్తుపట్టగలడా? చూడల!" అనుకుని అంతా వచ్చిన దారిన పోయారు.

కోటిగాడు కొంప చేరాడన్న మాటేగాని, వాడికి ఒళ్ళు తెలియడం లేదు. గుమ్మం ముందు ముగ్గేస్తున్న తల్లిని తోసుకుని లోపలికి చక్కాపోయాడు.

"ఏటిరా కోటీ! ఏంటాపరుగు? కళ్ళు కనబడ్డంలా?" విసుక్కుంది నూకాలు.

"ఇటేలా రాయే అమ్మా!" లోపలి నుంచి కేక వేశాడు కోటి.

ముగ్గు చెయ్యి చీర కొంగున తుడుచుకుంటూ—

"ఏమైందిరా? ఏమిటా ముఖం అలా వుంది?" అంటూ మంచంమీద ఒరిగిపోతూ కూర్చున్న కొడుకుని చేరింది రెండంగల్లో.

"అమ్మా! పోలి మామ ఎవరినో చంపే శారేంటి?" అన్నాడు.

"చంపారా?" యింకా పూర్తిగా దానికి అర్థం కాకుండానే కోటిగాడి నోరు గట్టిగా మూసేసింది నూకాలు.

"బాబూ! కోటీ! నీకంటే తెలవదు. నువ్వేం చూడలేదు. మాట్లాడక పడుకో." అంది బలవంతాన మంచంమీద పడుకో పెట్టేసి ఓ చింకి దుప్పటి కప్పేసింది. ఏమీ తెలియకుండానే నూకాలు గుండెలు దడదడ కొట్టుకుంటున్నాయి. 'కోటీశు! నా తండ్రివి కదరా! నీకెందుకొచ్చిన గొడవ. అళ్ళూ ఆళ్ళూ చావనీ, చంపుకోనీ! మన కెందుకు చెప్పు...నాయనా! మన్ని చంపేస్తార్రా బాబు. బతికుండాల నువ్వు. నా కంతే చాలు" అంటూ తెగ బతిమలాడింది.

కోటిగాడి కిదంతా అర్థం కాడంలేదు. "నా కళ్ళతో నేను చూస్తినంటే లేదంటావే?" విసుక్కున్నాడు తల్లిమీద.

"లేదు— నువ్వు ఏం చూడలేదు. అంతే" గదమాయించింది నూకాలు.


తల్లి ముఖంలోకి వింతగా చూశాడు కోటిగాడు. మంచివాళ్ళు అబద్ధాలాడరంది— టీచరమ్మ. మరి అమ్మ? నిజం చెప్పనివ్వదేం? నిజం చెప్పినా నమ్మదేం? ఎలా? వాడి చిన్న బుర్రలో ఆలోచనలమీద ఆలోచనలు రేగాయిగాని, అది గట్టున పడటం లేదు. అల్లకల్లోలం చేస్తూ మనస్సులోకి కొట్టుకుంటున్నాయి.

"మీ బాబొస్తాడింక రాతిరంతా కూడా నిద్రా లేదు. కోటీ నువ్వు బాబుని కళ్ళ బెట్టుకురా!" బతిమాలుతున్నట్టు వాడి తల నిమురుతూ కూర్చుంది నూకాలు. బాగా పొద్దెక్కేసింది. భయంతో అలసిపోయిన కోటి, తల్లి తల నిమురుతూంటే కల్లత నిద్రలో పడ్డాడు.

"రా మావ! మన పోలిగాడు మంచి తగవు తెచ్చేట్టున్నాడు. గంజి నీళ్ళేనా తాగావా? ఉట్టి పోరానేనా?" విసుక్కుంటూనే చద్ది సిద్ధం చేసింది. మొగుడికి కాస్త దగ్గరగా కూర్చుంటూ "నానా" అందో లేదో — కోటిగాడికి హటాత్తుగా మెలకువ వచ్చేసింది. కళ్ళు తెరిచి చూశాడు. ఎక్కడున్నది— అబ్బ! చెట్టుమీద లేను— అని తండ్రికేసి చూశాడు— లక్షణం లేని

అష్టనిధుల ప్రయోజనం

"ధర్మ పథం"



నిధులు తొమ్మిది అనీ, అవి కుబేరుని దగ్గర ఉన్నవనీ, అందువల్లనే అతడు ధనాధిపతి అయినాడనీ చెప్తున్నారు.

మహాపద్మశ్చ పద్మశ్చ
శంఖో మకర కచ్ఛపౌ,
ముకుందః కుందనీలాచ
వర్చశ్చ నిధయోనవ.

అని అమర నిఘంటువులో ఉన్నది. కాని కొన్ని గ్రంథాల్లోనూ, పురాణాల్లోనూ నిధులు ఎనిమిది చెప్పబడినవి. చివరి 'వర్చం' విడువబడింది

నిధులు లక్ష్మిని – అంటే సంపదను ఇచ్చేవి. అష్టభోగాలు, అష్టైశ్వర్యాలు, అష్టకష్టాలు ఉన్నట్లే నిధులు కూడా ఎనిమిదే అని చెప్పడం సమంజసమని కొందరు ప్రాచీనుల అభిప్రాయం.

నిధికి ప్రయోజనం ప్రజోపయోగం. క్రయ విక్రయాలకు, ఇచ్చిపుచ్చుకొనుటలకు అది ఉపయోగించాలి. ఖర్చు చెయ్యకుండా ఇనప్పెట్టెలో దాచుకొన్నధనం ఎంత ఉన్నా– అది మూలపడి ఉండవలసినదే! దానికి విలువ లేదు. ఉపయోగానికి వచ్చినప్పుడే విలువ ఉంటుంది.

"అష్ట నిధులు ప్రజోపయోగానికి ఏర్పడినవే! నాటిలోనూ సాత్వికాలు, రాజసాలు, తామసాలు, మిశ్రాలు అనే భేదం ఉన్నది. ప్రతిదానికీ ప్రత్యేకమైన ప్రయోజనం ఉన్నది. పద్మనిధి సాత్వికమైనది. సాత్వికునికే లభిస్తుంది. బంగారం, వెండి మొదలైన లోహాలను ఇస్తుంది. చాలా తరాలు నిలిచి ఉంటుంది. మహాపద్మనిధి కూడా సత్వాధారమైనదే; సాత్వికునికే లభిస్తుంది. దీనివల్ల రత్నాలు దొరుకుతవి. ఇది ఏడు పురుషాంతరాలు ఉంటుంది.

మకరం తామసనిధి. తమోగుణ ప్రధానులవిధియిది. దీనివల్ల కత్తి మొదలైన ఆయుధాలు లభిస్తాయి. వంశపరంపరగా ఉండదు. కచ్ఛప నిధీ ఇట్టిదే. తామసునికే లభిస్తుంది. తాను వ్యవహారవశుడే కాని గొప్ప లోభి. రత్నధనాల్ని భూమిలో దాచి ఉంచుతాడు.

ముకుందం రజోగుణ ప్రధానం. అట్టి వానికే దొరుకుతుంది. వీణాది వాద్యాలమీద ఆసక్తి. తానుభవించి గాయకులకే ధనం ఇస్తాడు. కుందం సత్వ రజోగుణ ప్రధానం. ఆ గుణాలున్నవానికే దక్కుతుంది. అతడు రత్న వ్యాపారం చేస్తాడు.

శంఖనిధి రజస్తమోగుణమయం. గుణాలు ఉన్నవానికే లభిస్తుంది. ఇదిఉన్న వాడు తాను సుఖాలు అనుభవిస్తాడు, ఇతరులకీయ్యడు.

సత్వతమో గుణాలుకల నిధి నీలం. ఆ గుణాలున్నవానికే లభిస్తుంది. వాన్యముల క్రయ విక్రయాల్లోనూ, పగడాల వ్యాపారంలోనూ గట్టివాడు. ప్రజోపయోగ కార్యాలు శాశ్వతంగా చేస్తాడు.

"అయ్యో–నువ్వేం?" అంటూ ఆత్రుతతో దగ్గరగా వచ్చి కూర్చున్నాడు.

మాకాలు కోపంగా కొడుకు ముఖంలోకి చూసింది. కాని లెక్కపెట్టి దల్చుకోలేదు కోటీ.

"బాబూ!" అంటూ ప్రారంభించి ఏక బిగిని తను చూసినదంతా చెప్పేశాడు. నోరెళ్ళబెట్టి కొడుకు మాటలు వింటున్నాడు వెంకన్న.

"నిజం బాబు! నే చూశాను. ఒట్టు!" అంటున్నాడు కోటీ. అప్పటికి గాని తట్టలేదు వెంకడికి యింకెవరేనా వింటారేమో నని– చూసిలేచి వీధి తడక తలుపు వేసి ఓసారి చూసి, లింటన్న చేత్తోనే కోటీశు నోరు గట్టిగా మూసేశాడు వెంకన్న. "ఓరి పిచ్చినోడా! గట్టిగా వాగబోకరా! కొంప మునిగిపోతది. నీకేటి తెలుసురా దేలంత లేవు – నోరు మూసుకో. నీకేం తెలియదు" కోపంగా కసిరాడు.


తల్లికేం తెలియదు, అందుకే తను చెప్పినది నమ్మలేదు. అనుకున్న కోటిగాడికి తండ్రి కూడా నమ్మకపోవడం మరింత వింతగా తోచింది. హరిశ్చంద్రుడు అంతటి పెద్ద విషయానికి అబద్ధం ఆడలేదు. మరి అరిలాంటి వారున్నారా? అని టీచరమ్మని ఓసారి అడిగితేనె గాంధీజీ గురించి చెప్పారమ్మ. అలాంటోళ్ళున్నప్పటికీ పృథోరణి అర్థం కాలేదు కోటిగాడికి.

"ఒరే కోటీ! మళ్ళీ యీ గొడవ నీ నోరు దాటితే, నాలిక చీల్చేస్తాను. నోరు మూసుకు పడుండు. అనవసరంగా చచ్చిపోతావురా!" ఆప్యాయంగా కొడుకు తల నిమిరాడు వెంకన్న.


"మాకాలూ! కోటిగాడికి, జ్వరం అని చెప్తావేం! నువ్వు కాస కన్నేసి చూడు పిల్లో. యీ పూట ఏలం తేలిపోద్ది. పీడ వదిలిపోద్ది. యీ పెద్దోళ్ల మధ్య మనం బక్కవాళ్లం కదే యిరుక్కుని చస్తాం"– తింటున్న గంజీ అన్నంలో చెయ్యి కడిగేసి– చెవిలోంచి చుట్టముక్క తీశాడు. దాన్ని తాపీగా అంటించాడు. గోడకి చేరబడి ఆలోచనలో మునిగిపోయాడు. "ఇలా ఒరిటం మునసబు గొడవే మాకాలూ చేపల పులుసు కి పాలెంత తెలుసుకోవాలని – కల్లు పాకలన్నీ కొనేశాడనుకో. నోరు మూసుకు ముంద దానికి– మునసబుగారం తక్కువోరా కరణంగారి కంటే–?... నిన్న ఒక్క క్షణం ... ఒక్క క్షణం కూర్చోలేదు. పంపోలేదా అలా యిటూ అటూ పరుగెడుతూనే వున్నావే మాకాలూ. ఉండు చూడు, తీరి కూర్చుని..." బాధ ధ్వనించింది వెంకన్న గొంతులో.

"వాడేం చేస్తాడు మావా! మాకాలు కాబోలు– అన్ని సంగతుల్లాగే చెప్పాలని పరుగెత్తుకొచ్చాడు– యిక నోరు జారడులే మావా! నే చెప్తాగా!" భర్తని ఓదార్చాలని చూసింది మాకాలు. కాని ఇలాంటిని నిప్పులబడిన కట్టె పట్టెని తెలియక పోలేదు వెంకడికి. కానీ, ఎవరున్నారో తెలియకుండా పెదబాబుకి చెప్తే తంటాగాదా! అదీ వాగి బాధ.

(ఇంకా వుంది)







కిరీటిరావు సాహిత్యాభిలాషి. అంతే కాదు మంచి రచయిత కూడాను. ఇటీవల వస్తున్న అనేక తెలుగు పత్రికల్లో కిరీటిరావుకి మంచి స్థానం వుంది. ఆయన రచనలను అమితంగా ఆదరించే పత్రికలూ వున్నాయి. విపరీతమైన మోజు చూపించే అభిమాన పాఠకులూ వున్నారు.

అసలు కిరీటిరావులో మొట్టమొదటి సారిగా సాహితీ జిజ్ఞాస కలిగించింది రాజారావు.

రాజారావుకీ, కిరీటిరావుకీ మంచి స్నేహం వుంది. సాహిత్యం వారిద్దరి మధ్య మరింత అనుబంధం ఏర్పరచింది. దాంతో ఒకరంటే మరొకరికి ఎడతెగని అభిమానం.

రెండు సంవత్సరాల క్రిందట ఇద్దరూ కలిసి ఆంధ్రా యూనివర్సిటీలో, సోషియాలజీ ఫైనల్ చదివేవారు. ఒకే క్లాసు చదవడం మూలంగా ఇద్దరి మధ్యా మరింత సన్నిహితం ఏర్పడింది.

అదృష్టం కొద్దీ చదువు పూర్తవగానే ఇద్దరికీ ఉద్యోగాలు లభించాయి. ఉద్యోగం మాత్రం ఇద్దరినీ విడదీసింది. రాజారావు వుద్యోగం ఢిల్లీలో అయితే, కిరీటిరావు మాత్రం విశాఖపట్టణంలోనే సంపాదించ గలిగాడు.

* * *


చదువుకొనే రోజుల్లో, ఏ మాత్రం తీరిక దొరికినా, వాళ్ళ కామన్‌రూం పక్కనే వుండే, మామిడి తోటలోకి పోయేవారు. అక్కడ కూర్చుని సాహిత్యం గురించి రచయితల వివరాలు గురించి చర్చిస్తూ వుండేవాళ్ళు. ఆదివారం వస్తే సముద్రం ఒడ్డుకుపోయి గంటల తరబడి సాహిత్యం గురించి మాట్లాడుకునేవాళ్ళు.

"సమాజంలో ఉన్నతవ్యక్తిగా గుర్తింపబడాలంటే రచనలందుకు బాగా దోహదం చేస్తాయి" అని చెప్పిన రాజారావు మాటలు కిరీటిరావుకి టానిక్‌లా పనిచేసాయి. ఆరోజు నుండే అతను కలం పట్టాడు. రాజారావు మాత్రం సాహిత్యాభిమానిగానే మిగిలిపోయాడు.

* * *

అచ్చయిన తన కథలను ఢిల్లీలో వున్న తన మిత్రుని అభిప్రాయం కోసం ఎదురు చూస్తుండటం కిరీటిరావుకి అలవాటు.

ఒక రోజున రాజారావు దగ్గర నుండి వుత్తరం వచ్చింది. పోస్టుమాన్ చేతిలో



పిరికివాడా!

కె. పేరాం

పెట్టగానే ఆతృతగా చించి చదివాడు కిరీటరావు

డియర్ ఫ్రెండ్!

నీవు ఈమధ్య రాసిన వివిధ పత్రికల్లోని పది కథలూ చదివాను. రచయితగా నీవు కీర్తింప బడుతున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది కానీ ... నీవు రాసిన పది కథలూ ఒకే కోవకు చెందినట్లున్నవి వస్తు వైవిధ్యం లేదు దాదాపు ఏడెనిమిది కథల్లో ఇతివృత్త మేమిటి? పేదవాడైన హీరో, బాగా డబ్బున్న హీరోయిన్, వాళ్ళిద్దరి గాఢమైన ప్రేమ. చివరకు వాళ్ళ ప్రేమ ఫలించక పోవడం.

ఫార్ములా కథల మూసలోనే నీవూ నడిపించేశావు అందమైన భవనాలు, ఖరీదైన కార్లు చుట్టూ కథలల్లేశావు. నిజానికి నీవు పది కథల్లో చెప్పదలచుకున్నది, ఒకే ఒక కథలో చెప్పవచ్చు- నీవు రాసిన పద్ధతి రచయితగా బ్రతకడానికి ఉపయోగపడుతుందేమో కాని, ఎదుగుదలకు ఎంత మాత్రం ఉపయోగపడదు

నీవు ఉత్తమ రచయితగా ఎదగడానికి నాదొక చిన్న సలహా, పాటిస్తావని ఆశిస్తాను

మొట్ట మొదట నేయవలసిన పని ఊహాలోకల్లో విహరించే కథలు రాయడం కట్టిపెట్టు. అటువంటి రచనల వల్ల ఏ మాత్రం ప్రయోజనం లేదు రచయిత చుట్టూ వున్న పరిస్థితులు విస్మరించి పెట్టనట్టు వుండకూడదు సంఘ శ్రేయస్సుకు రచయితకూడా బాధ్యత వుంది సమాజాన్ని సంస్కరించి, లోపాలను దిద్దుకోవలసిన అవసరం వుంది. అందుకోసం జీవిత చిత్రణ కథలు రాయడం అవసరం, నీ చుట్టూ వున్న జీవితాలను పరిశీలించు, ఎన్నో అట్టడుగునున్న జీవితాలు కనిపిస్తాయి. వాళ్ళ గురించి కథలు వ్రాయి. మురికివాళ్ళ గురించి, మురికి వాడల్లో నివసించేవాళ్ళ గురించి నీ కథల్లో పాత్రలుగా చిత్రీకరించి అటువంటి నికృష్టపు బ్రతుకు అనుభవించడాని కారణ మేమిటని? సమాజాన్ని నీవు ప్రశ్నించు.

మరొక సలహా ఏమిటంటే నీ రచనా, నీవు ఊహించి రాయడం పరిశీలన చేస్తూ రచన చెయ్యడం ప్రారంభించాలి. హృదయ విదారకమైన సంఘటన ఎదురైనప్పుడే దాన్ని కథగా చిత్రీకరించు

అలాంటి కథలు నీవు రాయగలిగిన నాడు రచయితగా నీ గొప్పతనాన్ని అభినందిస్తాను. నా సలహా పాటిస్తావని విశ్వసిస్తూ, నా విమర్శను సహృదయంతో స్వీకరించగలవని, ఆశిస్తూ, నీ జాబు ఇంతటితో ముగిస్తున్నాను.

ఇట్లు,
నీ చిరమిత్రుడు
రాజారావు,
ఢిల్లీ - 25

మిత్రుని ఉత్తరం కిరీటరావుని మేల్కొలిపింది కథలంటే ఏమిటో బోధపడింది. ఇంతవరకూ, తన కథలు ఎంతో గొప్పవని మురిసిపోతున్న తనకి యిప్పుడా కథలన్నీ చెత్తగా కనిపించాయి

రాజారావు చెప్పింది నిజమే చుట్టూ అనునిత్యం అనేక సంఘటనలు జరుగుతుంటాయి ఇలాంటి వాస్తవ సంఘటనలు వదిలిపెట్టి, వూహా పూరితమైన సెంటిమెంటు గల కథలు రాయడం తెలివి తక్కువ తనమే యిలాంటి కథల వల్ల ప్రయోజనం కూడా శూన్యం- సరైన కథ రాయాలంటే ఏదైనా సంఘటన ఎదురవ్వాలి. అందరికి కనుక తప్పకుండా విర్మ... కిరీటరావు ... నుండి

పిరికివాడా?

అనేక విషయాలు తెలుసుకోవడం కోసం అనేక పుస్తకాలు చదవడం మొదలెట్టాడు.

కిరీటిరావు సాయంకాలం పూట ప్రతిరోజూ పట్టణానికి, సెంటర్లో వున్న "జగదాంబా" జంక్షన్‌కి షికారు వెళ్ళడం అలవాటు — కారణం అక్కడ వివిధ రకాల మనుషులు వస్తూ పోతూ, వుంటారు కధలకు చక్కని ప్లాట్స్ వాళ్ళ నుండి దొరుకుతాయి.

ఎప్పటిలాగే, ఆరోజు కూడా షికారుగా, జగదాంబ జంక్షన్‌కి వెళ్ళాడు కిరీటిరావు. ఐదు నిముషాలసేపు అక్కడ నుంచున్నాడో లేదో, ఒక హృదయ విదారకమైన సంఘటన చూడవలసి వచ్చింది ఆ దృశ్యం బలవంతుని దౌర్జన్యానికి బలహీనుడికి జరిగిన అన్యాయానికి ప్రతీక ఇక్కడ, బలవంతుడంటే శారీరకంగా బలమైన వాడు కాదు ధనంలో, అధికారంలో, పలుకుబడిలో అతగాడు బలవంతుడు. బలహీనుడు ఆర్థికంగా అణగద్రొక్కబడినవాడు.

ఈ దృశ్యం చూసేసరికి కిరీటిరావు, ఆవేశం ముంచుకొచ్చింది- మానవతావాదం పైకి లేచింది. ఈ అన్యాయం సహించరాని దనుకున్నాడు మనసులో. ఆ ఇన్‌స్పిరేషన్‌తో వెంటనే యింటికి పోయి తను చూసిన సంఘటన ఆధారంగా ఒక కధ రాసాడు పూర్తయ్యేక చదివితే తనకెంతో తృప్తి నిచ్చింది ఇన్నాళ్ళకో మంచి కధ రాయగలిగానన్న ఆనందం కలిగింది అన్యాయాన్ని ఎదుర్కొనడంలో రచయితగా తన బాధ్యత నెరవేర్చానని, మురిసి పోయాడు కిరీటిరావు.

తర్వాత ఆ కధను ఒక పత్రిక నిర్వహించే కధల పోటీకి పంపించాడు

తను ఎక్స్‌పెక్ట్ చేసినట్టుగానే తన కధకు ప్రధమ బహుమతి లభించింది. దాంతో కిరీటిరావు సంతోషం పట్టలేక పోయాడు ఒక అమాయకుడికి జరిగిన అన్యాయాన్ని అత్యంత సహజంగా చిత్రీకరించారని కిరీటిరావుని పొగుడుతూ, పాఠకులు ప్రశంసా ఉత్తరాలు కురిపించారు

తన కధ అందరి ప్రశంసలు పొందింది. అయితే అందరి అభిప్రాయాలు ఒక ఎత్తు, మిత్రుడు రాజారావు అభిప్రాయాలు ఒక ఎత్తు. అందుచేత రాజారావు దగ్గర నుండి అభిప్రాయం రావలసి-వుంది ఈ కధ తప్పకుండా వాడికూడ నచ్చి తీరుతుంది. అని భావించి మిత్రుడి జాబుకోసం ఎదురు చూసాడు కిరీటిరావు.

రాజారావు దగ్గర నుండి ఉత్తరం వచ్చింది.

ప్రియ మిత్రమా!


నీకు కధల పోటీలో ప్రధమ బహుమతి లభించినందుకు, నాకు ఆగ్రహం కలిగింది. కాని.. ఒక అమాయకుడైన దరిద్రుడ్ని ధనికుడైన ఒక పెద మనిషి నాల్గురోడ్ల కూడలిలో అన్యాయం చేస్తుంటే అక్కడున్నవాళ్ళెవరూ డబ్బుగల పెద్ద మనిషికి భయపడి అతని అన్యాయాన్ని ప్రతిఘటించలేక పోయారు- పైగా తనని కొట్టినట్టు సాక్ష్య మివ్వడాని క్కూడా అందరూ భయపడ్డారు- ఈ సంఘటన ఆధారంగా కధ రాశానన్నావు బాగానే వుంది. అయితే ఆ సంఘటన జరిగేటప్పుడు నీవు కూడా అక్కడే వున్నట్టు రాసావు నీవు కూడా అక్కడే వుండి ఆ దారుణమైన సంఘటన చూస్తూ ఆ పెద మనిషి దౌర్జన్యాన్ని ఎదిరించలేక పోయావు కాని, ఆ సంఘటన ఆధారంగా వేస్కొని, ఇంటికి పారిపోయి ఒక కధ రాసేసి, దానికి బహుమతి కూడా కొట్టేసి మురిసి పోతున్నావు- నిజంగా నీ అంతటి పిరికివాడు మరొకడు వుండడు

అసలు నీవు కధలు రాసేది ఎందుకు? సామాజిక ప్రయోజనాలు ఆశించి, అన్యాయాన్ని ఎదిరించడానికేనా? ధనమదాంధులు దరిద్రులను ఎంత నీచంగా చూస్తున్నారో వివరించడానికేనా? అయితే వాళ్ళ గురించి కధల్లో మాత్రమే రాస్తావు నిజ జీవితంలో ఎదురయితే పిరికిలా పారిపోతావు. యిది సహించరాని నేరం. ఇటువంటి కధలు రాయడం కంటే కళ్ళాన్ని కట్టి పెట్టడం మంచిది ఎందుకంటే ఈ పద్ధతి నిన్ను పూర్తి వ్యాపారస్తుడుగా తయారుచేస్తుంది.

ఇట్లు,
రాజారావు,
ఢిల్లీ.

ఉత్తరం పూర్తిగా చదివి ఆశ్చర్యపోయాడు కిరీటిరావు మంచి రెస్పాన్సు వస్తుందనుకున్న ఈ కధనుకూడా రాజారావు తిట్టిపోసాడు తర్వాత కొంతసేపు నిశితంగా ఆలోచించాడు

ఏ సంఘటన చూసి తను కధ రాశాడో— ఆ సంఘటన జరిగినప్పుడు తను అక్కడే వుంటూ, ఆ అన్యాయాన్ని ఎదిరించలేకపోవడం రాజారావు అన్నట్టు నేరమా? తనలోని పిరికితనమా? లేకుంటే ఈ విషయంలో రచయితగా తన బాధ్యత ఎంత వరకు? అని కిరీటిరావులో సంఘర్షణ ప్రారంభమయింది





వివా
రోజంతటికీ కావలసిన
చేవను పెంపొందిస్తుంది.
రాత్రిపూట సుఖంగా
నిద్రపుచ్చి ప్రొద్దున్నే
చేవతో తాజాగా
వుండేలా తయారు
చేస్తుంది.
వివా, రోజంతటికీ కావలసిన చేవను
పెంపొందిస్తుంది!
వివాలోని ఆధునికమైన సూత్రీకరణ మూలంగా దీనిలో శక్తినిచ్చే మాల్ట్ ధాతువు (టిష్యూ) పెంపొందించే ప్రొటీను వున్నాయి ఇవి పనికీ ఆటకీ కావలసిన శక్తిని పెంపొందిస్తాయి
వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ
చేస్తుంది రాత్రిపూట!
పడుకోబోయేముందు రుచికరమైన వేడి వివా ఒకకప్పు తాగుతుంటే అది మీకు విశ్రాంతినిచ్చి మీరు పొద్దున్నే తాజాగా పుంజుకుని నిద్రలేచేదాకా పోషక శక్తిని సమకూరుస్తూనే ఉంటుంది
JiL
జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్.
పి.ఓ. జగత్‌జీత్ నగర్ కపుర్‌థలా జిల్లా (పంజాబ్)
VIVA
The Day and Night Health Drink
BUILDS UP STAMINA
మీకు తెలుసా ?
కోల్పోయిన శక్తిని, నిద్రించే సమయంలో అది భర్తీ చేసుందని డాక్టర్ల అభిప్రాయం పోషక శక్తిని పెంపొందించే ప్రక్రియనూ శరీరానికి అవసరమయ్యే పరిపోషణాన్ని నిద్ర సాధ్యం చేస్తుంది.
DEPTH OF SLEEP
Hours
0 1 2 3 4 5 6 7 8
నిద్రావస్థ పంపులు వంపులైన తీరులో ఉంటుందని వివరిస్తోంది విజ్ఞాన శాస్త్రం వివా మీకు విశ్రాంతిగా సరియైన పద్ధతిలో నిద్రపట్టేలా చేస్తుంది మీరు ప్రొద్దున్నే తాజాగా పుంజుకుని నిద్రలేవటంకోసం మీక్కావలసిన పోషక శక్తిని సమకూరుస్తుంది
పగలూ, రాత్రీ,
ఆరోగ్యన్నిచ్చే పానీయం
రుచికరమైన
వివా.
ASP/JIL/1A/78

వారఫలం

16-3-1979 శుక్రవారం మొదలు
22-3-1979 గురువారం వరకు

మేషం:— రావలసిన డబ్బు అందుతుంది. సాటివారిలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

వృషభం:— వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. వారం ఆఖరులో సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

మిథునం:— సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం: ఆదాయంకంటే ఖర్చులు అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

సింహం:— సంతోషకరమైన వార్తలు వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మోసపోయే అవకాశం ఉంటుంది. సుమ్మంధం లాభించిన గల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్య కార్యాలు చేస్తారు.

కన్య:— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. అధికారుల వల్ల జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

తుల:— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయోజనకర వ్యక్తులను కలుసుకొంటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధు మిత్రులను కలుసుకుంటారు.

వృశ్చికం:— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభించదు. రావలసిన డబ్బు సమయానికి అందదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.


ధనుస్సు:— వృత్తిలో మంచి అవకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. చికాకులు ఏర్పడతాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మకరం:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

కుంభం:— వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

మీనం— సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన సమాచారం అందదు.

—మహేష్ ●


దివ్యమైన తెలుపుకు
ఒకే దారి
క్రొత్త ఫార్ములా
డెట్
డిటర్జెంట్ ఉతికే పౌడర్
Greater Power
Extra Lather
Fresher Perfume
det
det
సాటిలేని వుతుకు శక్తి,
అదనపు నురుగు,
తాజా సువాసన మరియు
దివ్యమైన తెలుపు!
దివ్యమైన తెలుపు,
డెట్ యొక్క తెలుపు



మా అమ్మ నా పెళ్ళిలో నాకు
సింగర్ సూయింగ్ మెషీన్ ఇచ్చింది.
నేడు నేను మా అమ్మాయికి సింగర్ వారి
మెరిట్ ఇస్తున్నాను.

మెరిట్*

సూయింగ్ మెషీన్

జీవిత కాలమంతా మన్నే కానుక

...ప్రతి మెషీన్ కూడా 4000 గంటలపాటు నిరంతరం పని చేసేందుకు గాను నాణ్యతను గురించి సింగర్ వారు చేసే తనిఖీలే ఆ మన్నికకు కారణం.



కానుకగా ఇచ్చేందుకుగాను సింగర్ వారి సూయింగ్ మెషీన్ తరతరాలుగా గొప్ప ఎన్నికగా వస్తూ ఉంది—పెళ్ళి కానుకగానైనా సరే, వార్షికోత్సవపు కానుకగానైనా సరే. ఎక్కువ మంది ప్రజల సింగర్‌నే ఎన్నుకోడానికి ఇవి కొన్ని కారణాలు:

అనుభవం

సింగర్ వారు ప్రపంచంలో మొదటి సారిగా వాణిజ్య కుట్టు మిషన్లు అమ్మడం ప్రారంభించారు. అంటే 125 సంవత్సరాల అనుభవం అన్నమాట. నేడు భారతదేశంలో అత్యంత పాతవైన కుట్టు మిషన్లు సింగర్ మెషీన్లే. వాటిలో కొన్నిటిని మీరు చూసే ఉంటారు.

విస్తృత శ్రేణి

విస్తృత శ్రేణిలో గల ఎన్నో కుట్టు మిషన్ల నుండి మీరు ఎన్నిక చేసుకోవచ్చు. ప్రతి వారి అవసరాలకు అనువైన అందుబాటులో ఉండే మోడల్స్ ఉంటాయి.

పథకాలు

సింగర్ వారు అనువుగా ఉండే వాయిదాలలో కొనుగోలు పథకాలను ప్రవేశ పెడుతూ ఉంటారు గనక ఒక్కసారిగా మీరు సొమ్ము చెల్లించ లేకపోతే సులభ వాయిదాలలో చెల్లించవచ్చు.

పొదుపు



మీ ఇంట్లో వారందరి బట్టల్ని మీరే కుడితే ఎంత పొదుపు చేయగలరో ఆలోచించండి. బట్టల్ని కుట్టేందుకు ఈ రోజుల్లో ఎంత ఖర్చవుతుందో చూస్తే చాలు, ఈ కుట్టు మిషన్ ఖరీదును అదే రెండేళ్ళలోగానే మీరు చెల్లించెయ్యవచ్చు అని మీకే అనిపించి తీరుతుంది.

షాపులు


సింగర్ వారికి దేశమందంతటా డీలర్లున్నారు గనక మీ ఇంటికి బాగా దగ్గరలో సింగర్ షాపు ఉంటుంది లేక డీలర్ ఉంటాడు.

సేవా సౌకర్యం

సింగర్ వారి కుట్టు మిషను చిరకాలం మన్నేదిగా రూపొందించబడుతుంది. విస్తృతంగా గల సింగర్ షాపుల వలన మీ కుట్టు మిషన్ ఎల్లప్పుడూ మంచి స్థితిలో ఉండేటట్లు చూసేందుకు నిపుణులైన వారి సేవాసౌకర్యం ఉంటుంది. జీవిత కాలమంతా మీరు సేవను పొందవచ్చును.

నిమిషానికి 1000 కుట్లు

నిమిషానికి 1000 కుట్లు కుడుతుందని తేలిన కుట్టు మిషన్ మెరిట్. మెరిట్ సూయింగ్ మెషీన్‌లో అమర్చబడే ప్రతి భాగాన్నీ సింగర్ వారు క్షుణ్ణంగా పరీక్షిస్తారు. ప్రతి మిషన్ ఖచ్చితంగా పనిచేసేలా తయారుచేయబడుతుంది... జీవిత కాలమంతా మన్నేలా.



ఎప్పుడూ కుట్టు దాటిపడదు

మెరిట్, ఒక్క కుట్టూ దాటి పోకుండా, ఆగకుండా 4000 గంటల పాటు నడవాడలని సింగర్ వారి అంచనా. నాణ్యత గురించి ఇలా శ్రద్ధ తీసుకుంటారు గనకనే సింగర్ వారికి ప్రపంచ విఖ్యాతి.

సింగర్ నుండి

మెరిట్ సూయింగ్ మెషీన్

నవ వధువుకు పెళ్ళి కానుక

CHAITRA-SM-275 TEL

జీవిత మాధుర్యం



సీరియల్

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

10

(గత సంచిక తరువాయి)

ఆ మరునాడు రాజభూషణం కబురంపగా ఆ ఊరులోని ఓ అయిదుగురు టోకు కూరగాయల వ్యాపారస్తులు వచ్చేరు ఆనంద నిలయంకు. వినోద్, భూషణం పనివాళ్ళచేత ఆ కేబేజీలను, ఆ కోపీ పువ్వులను, టమాటాలను, నూలుకోలు దుంపల్ని కోయించి వేరు వేరు గుట్టలుగా తూకంవేసి పెట్టేరు. మొత్తం అన్నీ కలిపి నాలుగువేల కిలోగ్రాములకు కాస్త ఎక్కువగానే తూగేయి. ఫలపుష్ప ప్రదర్శనకోసమని ఓ ఇరవై పెద్దసైజు కూరగాయల్ని వుంచేసి మిగతావన్నీ కోయించేరు. మార్కెట్టులో చిల్లరగా అమ్మే ధర కేజి రూపాయి ఏభై పైసలకు కాస్త ఎక్కువగానే వుంది. అందుకే టోకుగా కేజి రూపాయి చొప్పున ఆ కూరగాయలన్నిటినీ, నాలుగువేల రూపాయలకు ఆ వర్తకులకు అమ్మివేసేడు భూషణం, వినోద్ సలహాపై. ఆ వర్తకులు ఆ డబ్బును చెల్లించి మరో గంటలో బండ్లను తెచ్చి ఆ కూరగాయల్ని తీసుకుని వెళ్లిపోయేరు.

"అత్తయ్యా! ఈ రాత్రి కోపీపువ్వును, బంగాళాదుంపల్ని, ఉల్లిపాయలు, బీన్సు కలిపి ఘుమఘుమగా వేయించి పెట్టండి. ఈ నాల్గురోజులు మనం మరో కూర తినవద్దు. తోట పంటనే తిందాం. అప్పటికి మనకి తృప్తి."

"అలాగే బాబు."

"బాబూ వినోద్ — ఈ నాలుగువేలను నా చేతిలో వుంచేసి రాత్రి వంట గురించి అత్తయ్యతో మాట్లాడుతూ కూర్చున్నావేం? ఈ డబ్బును ఏం చెయ్యమన్నావు?"

వినోద్ ఆశ్చర్యంగా భూషణం వైపు చూసేడు —

"అదేమిటి మామయ్యా డబ్బును ఏం చెయ్యడం అని అడిగిన అమాయకుణ్ని మిమ్మల్నే చూసేను. డబ్బును ఏం చేస్తారు? వాడుతారు— ఖర్చు చేస్తారు. కొత్త నార్లను, విత్తనాల్ని, ఎరువులను కొనడానికి కొంత ఉపయోగించండి ఈమారు వంగ, బెండ, మిరప నాటుదాం. ఆ టమాటా చెట్లు మరి రెండునెలల వరకు పనికివస్తాయి. మళ్ళీ కాస్తాయి. వెనుక వరుసల్లో ఆనప, గుమ్మడి పాదులు పెడ్దాం."

"అబ్బాయి చెప్పినది బాగుంది. కొత్తరకాలను వేద్దాం," అంది విశాలాక్షి.

"వాటిని ఎలా పెంచడం, ఏ ఏ ఎరువులు వాడాలి ఎంత నీరు పెట్టాలి ఎగ్రికల్చరల్ ఆఫీసుకు వెళ్ళి కనుక్కొనిరండి. వాళ్ళ సలహాప్రకారం చేద్దాం. ఇలా మనం ఋతువులనుబట్టి పంటల్ని మార్చుచేస్తుంటే, సకాలంలో ఎరువులు వేస్తుంటే భూమి సారవంతంగా వుంటుంది పైగా కూరగాయల కాపు బాగుంటుంది.

క్రమేపి మన పనివాళ్ళకు ఈ పంటలు వేయడం తెల్సి, అలవాటు అవుతుంది. తరువాత ఎగ్రికల్చరల్ ఆఫీసును సంప్రదించవలసిన అవసరమే అంతగా వుండదు. ఏమంటారు?"

"సరే బాబూ — నీ ఇష్టమేకానియ్యి. కాని ఇందులో కొంత డబ్బును నీ అవసరానికి తీసుకుంటే నేను సంతోషిస్తా."

"మామయ్యా నాకిప్పుడు డబ్బు అవసర మేముంది — మీరే చెప్పండి? అత్తయ్య ధర్మమా అని భోజనం, టిఫిను, కాఫీ సకాలంలో తీసుకుంటున్నాను. చక్కని బస కుదిరింది. నాకు మరే అలవాట్లు లేవు. అందుకే నాకు డబ్బు అవసరం ప్రస్తుతంలేదు. తరువాత లెక్కలు చూసుకుని నావంతు లాభం నేను తీసుకుంటాలెండి. అంతదాకా నావంతు లాభాన్ని తిరిగి ఈ వ్యాపారంలోనే పెట్టేననుకోండి. సరేనా — అలా ఓసారి ఫౌండ్రీ వైపు వెళ్ళివస్తా," అని మరోమాటకు తావివ్వకుండా వినోద్ బయటకు వెళ్ళిపోయేడు.

జరిగిన కథ - 7: బ్రతికి చెడ్డ భూషణం కుటుంబం చేసుకోబోయిన ఆత్మ హత్యా ప్రయత్నం వినోదమూర్తి రాకవల్ల విఫలమవుతుంది. వాళ్లను ఆదుకొనటానికి తోటను కౌలుకు తీసుకొని కొన్నాళ్ళు అక్కడే వుండాలనుకుంటాడు వినోదమూర్తి. లోగడ ఆస్తిలో తన వాటా తీసుకొని దుర్వ్యసనాలకు లోనై, సినీతార తిలోత్తమ వ్యామోహంలో పడతాడు భూషణం తమ్ముడు చక్రవర్తి. ఆస్తి అంతా హరించగా భార్య నిరాదరణతో కృశించి మరణిస్తాడు. వ్యాపారంలో కలిసిరాక భూషణం అప్పులపాలవుతాడు. కౌలుకి తీసుకున్న స్థలంలో కొంతమేర కూరగాయలకు కేటాయించి, మిగిలిన స్థలంలో ఫౌండ్రీ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తుంటాడు వినోదమూర్తి. 'విశాలా వెజిటబుల్ ఫారం', 'సుకుమార్ ఇండస్ట్రీస్'ల ప్రారంభోత్సవ సన్నాహాలతోపాటు; వినోదమూర్తి, లావణ్యల మధ్య ప్రేమ వికసిస్తుంటుంది. వారి ప్రేమ ఏ విధంగా పరిణమిస్తుందోనని భూషణం దంపతులు ఆందోళన చెందుతారు.

చేసేదేమీలేక భూషణం విశాలాక్షి వైపు చూసేడు. ఆమె చిరునవ్వుతో "సరే మీదగ్గరే వుంచండి. అబ్బాయి సంగతి తెల్సుగా. అతడికి డబ్బు ఇవ్వడమే తెల్సుగాని, పుచ్చుకోడం తెల్సినట్లు లేదు. అబ్బాయికి కావల్సినప్పుడల్లా డబ్బు ఎక్కడనుంచి వస్తుందో ఆ భగవంతుడికే తెలియాలి. అతని పేర అతనింటినుంచి ఉత్తరాలు మాత్రం వస్తుంటాయి, కాని మనిఆర్డర్లు మాత్రం ఎప్పుడూ రాలేదు. అతనికి బ్యాంకు ఎకౌంటు ఎంతుందో అతనికే తెలియాలి. ఇదంతా చాలా చిత్రంగా వుంది. మీరన్నట్లు అబ్బాయి సంగతి మనం పూర్తిగా తెల్సుకోగలిగితే మంచిదే."

"అబ్బాయితో నేను రేపు తప్పక మాట్లాడుతాను. మన సంగతి వివరంగా చెప్తాను. అక్కడితో నా మనస్సు కుదుటపడ్తుంది."

వినోదమూర్తి తిన్నగా ఫౌండ్రీ షెడ్డుకు వెళ్ళి మాధవరావును కలిసేడు. సుకుమార్ అక్కడే వున్నాడు. ఫౌండ్రీలో పని చురుకుగానే సాగుతోంది.

"ఏం మాధవరావు — పనెలాగుంది. ఈ ఊరి కుర్రాళ్ళు పని చేయగల్గుతున్నారా?"

"చదువుకున్న కుర్రాళ్ళు. తెలివితేటలున్నాయి, పనిలో శ్రద్ధ వుంది. త్వరగానే పని బాగా నేర్చుకున్నారు సార్. విజయవాడ నుండి నేను తెచ్చిన కొత్త ఆర్డరు మరో వారంరోజులకు పూర్తిచేసి పంపించేస్తాం సార్."

"గుడ్ — ఏం సుకుమార్! ఈ ఫౌండ్రీ పని ఇంటరెస్టింగ్‌గా వుందా?"

"చాలా ఉత్సాహంగా వుందండి. నేను బాగానే నేర్చుకుంటున్నాను."

"మొదట విజయవాడ మా బ్రాంచి నుండి కస్టమర్సు ఎడ్రసులను తెప్పించి, వాళ్ళందర్కి ఫౌండ్రీ గురించి తెలియజెయ్యి. రేట్లు మాత్రం విజయవాడ ఫౌండ్రీవాళ్ళు కోట్ చేస్తున్న రేట్లనే తెలియజెయ్యి. ఆ రేట్లకు కస్టమర్సు అలవాటు పడ్డారు గనుక పైగా ముఖ్యమైన పేపర్లలో ఈ ఫౌండ్రీ గురించి అడ్వర్టయిజుమెంట్లు వేయించు. అడ్వర్టయిజుమెంటు మేటరు ఇంగ్లీషులోను తెలుగులోను నేను వ్రాసిస్తాలే."

"సరేనండి"

"సార్! నాదో చిన్న మనవి."

"ఏమిటది మాధవరావు? శలవు కావాలా?"

"అలాంటిదేసార్. విజయవాడ ఫౌండ్రీకి నేను తిరిగి వెళ్ళిపోదామనుకుంటున్నాను మీ శలవయితే. నా భార్యకు ఒంట్లో అంత బాగుండడంలేదని ఉత్తరం వచ్చింది. పిల్లలు చిన్నవాళ్ళు. ఇక్కడ నేను చెయ్యవల్సిన పనంతా

చేసేసేను. ఇప్పుడు సుకుమార్‌గారు పనంతా బాగానే చూసుకోగల్గుతున్నారు. అందుకే మీకు అభ్యంతరం లేకపోతే నేను తిరిగి వెళ్తా సార్.''

''ఏం సుకుమార్—మన మాధవరావు వెళ్ళిపోతే నువ్వు మేనేజి చేసుకోగలవా ?''

''ఫరవాలేదులెండి — ఫోర్‌మెన్ ముసలయ్యగారున్నారుగా — అతను మరి రెండు నెలలుంటే నాకే ఇబ్బంది వుండదు. అంతగా ఏదైనా సమస్య వస్తే మీరున్నారు — నాకేం భయం ?''

''మాధవరావు — నీ భార్య ఒంట్లో బాగులేదంటున్నావు రేపే వెళ్ళు. ముసలయ్య మరికొన్నాళ్ళుండి వస్తాడు. నేను విజయవాడకు వ్రాస్తాలే. నీకేమైనా డబ్బు కావలుస్తే నన్నడుగు నేనిస్తా.''

''అలాగేసార్. కాని నేను అవతల ఎల్లుండి వెళ్తా సార్. ఎలాగూ ఇన్నాళ్ళున్నాను, ఎల్లుండేగా మీ పుట్టినరోజు. ఆ వేడుక చూసి వెళ్తాను సార్. మీరు మరోలా భావించకపోతే ఒకటి అడగాలని వుంది.''

''ఏమిటి మాధవరావు ?''

''మీరు ఈ పుట్టినరోజుకు హైద్రాబాదు వెళ్ళరా ? అమ్మగారు మీకోసం ఎదురు చూస్తుంటారు.''

''ఏమో — ఈ సంవత్సరం యిక్కడ వ్యవహారాలన్నీ ఇలా మధ్యలో వదలి వెళ్ళాలనిలేదు. ఇంకా చిన్నపిల్లాణ్నికాదుగా పుట్టినరోజు వేడుకలకు ఆరాటపడడానికి. ఇరవైయేదు నిండి ఇరవైయెనిమిది వస్తుంది. రమ్మని మా అమ్మగారు వ్రాసినా వచ్చే నెల వీలు చూసుకుని వస్తానని వ్రాసేను. నాకిప్పుడు ఏమీ వేడుకలు జరుపుకోవాలని లేదయ్యా.''

''అలాగనకండి — మా తృప్తికోసమేనా మీరు ఒప్పుకోవాలి.''

ఆ సాయంత్రం వినోద్ పనిమీద ఊళ్ళోకి పోయినప్పుడు సుకుమార్ ఇంట్లోకి వచ్చి తల్లితోను, తండ్రితోను, అక్కతోను జన్మదినం సంగతి చెప్పేడు —

''అమ్మా ! వినోద్‌గారి పుట్టినరోజు యెల్లుండట. అతనికిప్పుడు ఇరవైయేడు సంవత్సరాల వయస్సట. హైద్రాబాదు నుండి వాళ్ళమ్మగారు రమ్మని వేడుకున్నా అతను వెళ్ళడంలేదు. ఇక్కడ వ్యవహారాలు పూర్తికాలేదు, రాలేనని వ్రాసేసేరుట. మనెవ్వరికి అతని జన్మదినం సంగతే తెలియదు. ఇవాళ వినోద్‌గారు మాధవరావుగారితో మాట్లాడుతున్నప్పుడు నాకీ విషయాలు తెలిసేయి. మనకోసం మన మేలుకోసం వినోద్‌గారు ఇక్కడ వుండిపోతున్నారు. అందుకే మనం ఆయన పుట్టినరోజు పండుగ బాగా జరిపిద్దాం. మీరేమంటారు నాన్నా !''

''తప్పకుండా అలాగే చేద్దాం. కానీ అతనేమనుకుంటాడో !''

''అందుకే మన ఏర్పాట్లను మనం రహస్యంగా చేద్దాం.''

''సరే నువ్వు, లావణ్య బజారుకు వెళ్ళి ఖరీదైన టెర్లిన్ బట్టను కొని సూటును కుట్టించండి. కొలతలకు అతని పాత సూటొకటి అతని గదిలోనివి తీసుకుని వెళ్ళండి. దర్జీకి మాత్రం ఆ సూటు నెలాగైనా ఎల్లుండి ప్రొద్దున్న ఎనిమిదిగంటలకు తప్పకుండా ఇచ్చెయ్యాలని చెప్పండి. విశాలా నువ్వు అతని కిష్టమైన పిండివంటలతో భోజనం తయారుచెయ్యి — సరేనా.''

''అబ్బాయి కేమి యిష్టమో నా కిదివరకే తెల్సునండి. తల్లిని కొడుకు అడిగి చేయించుకునేటట్లు ఏ అరమరికలులేకుండా అబ్బాయి వంటకాల విషయంలో నాకు చెప్పి చేయించుకుంటాడు. అది నాకెంతో సంతృప్తినిస్తుంది. మన దగ్గర వున్నన్నాళ్ళు నేను అబ్బాయికి మేనత్తనేకాదు తల్లినికూడా. ఇంకో విషయం, మన వినోద్ పుట్టినరోజు సందర్భంగా మనతోబాటు మన ఫారం వర్కర్లు, ఫౌండ్రీ పనివాళ్ళు కూడా భోజనంచేస్తే అబ్బాయి సంతోషిస్తాడు. అబ్బాయి మనస్తత్వం అట్లాంటిది. అందుకే వాళ్ళనుకూడా భోజనానికి ఆహ్వానించండి. అదే మనం అబ్బాయి కిచ్చే అబ్బాయి మనస్సుకు నచ్చే మంచి కానుక అవుతుంది.''

''అమ్మ ఆలోచన చాలా బాగుంది. అలా చెయ్యండి నాన్నా,'' అన్నది లావణ్య.

''ఏమండీ, రేపు పెద్దయెత్తున వంట చెయ్యడానికి ఓ వంట బ్రాహ్మణ్ణి పిలిపించండి. నేను దగ్గరుండి కావల్సిన వంటల్ని చేయిస్తాను.''

''నేనూ తమ్ముడూ ఈ హాలుని బాగా అలంకరిస్తాం,'' అంది వనజ.



''సరే – అలాగే చెయ్యండి,'' అన్నాడు భూషణం.

సమావేశానంతరం సుకుమార్, లావణ్య మేడమీదకు వెళ్ళి వినోదమూర్తి పెట్టెలో నుంచి ఓ సూటుని తీసి సంచిలో పెట్టుకుని తండ్రి ఇచ్చిన డబ్బును తీసుకుని బజారుకు బయలుదేరేరు లావణ్య మనస్సులో, ఆమె ప్రత్యేకంగా వినోద్‌కి ఓ బహుమతిని ఇవ్వాలన్న కోరిక వుంది. అందుకు తల్లిని ప్రక్కకు పిలిచి –

''అమ్మా నాకో ముప్పై రూపాయలు కావాలమ్మా'' అని అడిగింది.

''ఎందుకే – నాన్నగారిచ్చేరుగా సూటుకు డబ్బు.''

''అదికాదమ్మా – నాకు విడిగా కావాలి.''

విశాలాక్షి లావణ్య సిగ్గుపడుతుండడం చూసింది. విషయాన్ని గ్రహించింది. లావణ్య తలను ప్రేమతో నిమిరి – ''పిచ్చితల్లీ ! తెచ్చిస్తానుండు,'' అని గదిలోని బీరువా నుండి ఓ ఏభై రూపాయల నోటుని తెచ్చి లావణ్య కిచ్చింది.

''లావణ్యా ! నువ్వు కూడా ఏదైనా రవికెలగుడ్డ మంచిది కొనుక్కో తల్లి.''

ఈలోగా సుకుమార్‌ని ప్రక్కకు తీసుకునివెళ్ళి వనజ, గోపీ వాళ్ళ కోరికల్ని తెలియజేసేరు.

''మేము కూడా బావగార్కి ఏవైనా బహుమతుల్ని ఇవ్వదలిచేం. అతనెప్పుడూ ఏవో ఉత్తరాల్ని వ్రాస్తుంటారు – అందుకే నాకోసం

జీవిత మాధుర్యం

మంచి లెటరుపాడు తీసుకునిరా'' అని వనజ చెప్పింది.

''నాకు ఓ ఖరీదైన పెన్నుతే – బావగార్కి ఇస్తాను,'' అన్నాడు గోపి.

''మంచి ఇబ్బందిలో పెట్టేసారే నన్ను. లావణ్యక్క ఏదో కొనే ప్లానులో వున్నట్లుంది. మీరూ కొనమంటున్నారు. మీకెవ్వరికి తెలియకుండా నేనో మంచి బహుమతి ఇద్దామనుకున్నాను. ఇప్పుడు మీరంతా కలసి నా ప్రత్యేకతేమీలేకుండా చేసేరు – కానివ్వండి,'' అని లావణ్యతో కలసి ఊళ్ళోకి వెళ్ళేడు సుకుమార్.

భూషణం తన గదిలో కూర్చుని తన సంగతి వివరంగా వినోద్‌కి ఎప్పుడు చెప్పడమా, ఎలా చెప్పడమా అన్న ఆలోచనలో పడ్డాడు.

ఆ మరునాడు ప్రొద్దున్న ఫలహారం అవగానే–

''అబ్బాయి వినోద్ ! నీతో మాట్లాడాలి. ఓసారి ఈ ప్రక్క గదిలోకి వస్తావా. విశాలా నువ్వూ ఓసారి రా,'' అని పిలిచేడు.

పిల్లలు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. తన పెండ్లి గురించి ప్రస్తావన కాబోలనుకొని లావణ్య సిగ్గుపడింది. తమ పరిస్థితుల గురించి ఏమైనా మాట్లాడుతారేమోనని సుకుమార్ మొదట సిగ్గుతో కాస్త కుంచించుకుపోయినా, తరువాత అదే సరైన పద్ధతని మనస్సుకు తట్టి కాస్త కుదుటపడ్డాడు.

''ఏమిటి మామయ్యా విశేషం – అత్తయ్యను కూడా రమ్మన్నావు ?'' వినోద్ కుర్చీలో కూర్చుని ఎదురుగా మంచంమీద కూర్చున్న భూషణాన్ని అడిగేడు.

''ఏం లేదు బాబూ – చాలా రోజులైంది నీకు కొన్ని విషయాలు చెప్దామనుకున్నాను. నీకు వివరంగా చెప్తేగాని నా మనస్సు కుదుటపడదు. మీ అత్తయ్య అదే ఉద్దేశపడుతూంది.''

''ఏమిటా సంగతి ?'' కాస్త సందేహిస్తూనే అడిగేడు.

''మేము ఎవరము ? – మా పరిస్థితులు ఎలాంటివి ? నువ్వు ఆనాడు రాత్రి మా యింటికి వచ్చినప్పటికి మా స్థితిగతులేమిటి ? అన్నీ నీకు ఏమీ దాచకుండా చెప్పదల్చేను.''

''అవన్నీ ఇప్పుడెందుకు మామయ్యా. అప్పటి స్థితి ఇప్పటి స్థితి ఒకటికాదుగా. రోజులు మారిపోయాయిగా. గతాన్నిప్పుడు తల్చుకోడం దేనికి ?''

''అదికాదు బాబూ – నువ్వు మా విషయాన్ని కొంత గ్రహించివుండవచ్చుగాని, నీకు మా సంగతి పూర్తిగా తెలియదు. ఏమీ గుప్తంచేయకుండా ఇప్పుడు నీకు మా పరిస్థితులన్నీ చెప్పవల్సిన అవసరం కల్గింది. అందుకే నీకు ఇబ్బందిగా ఉన్నా మా మనసు తృప్తికైనా విను బాబు.''

"సరే చెప్పండి."

"నా తండ్రిగారి పేరు రామరాజు. అతని కాలంలో ఈ భవనం, చుట్టూ వున్న ఈ తోట ఎంతో వైభవంగా ఉండేవి. ఆయన లక్షలపై వ్యాపారం చేసేవారు. ఆహార ధాన్యాలు, పప్పుదినుసులు టోకువ్యాపారం చేసేవారు. ఈ ఊరుకు ఉత్తరాన మాకో రెండు పెద్ద రైసుమిల్లులుండేవి. ఊరు మధ్యలోనున్న అజంతా సినిమాహాలు ఒకప్పుడు మాదే. ఆరోజుల్లో ఈ ఊరంతటికి వ్యాపారంలోనైతేనేమి సంపదలలో నైతేనేమి మాదే గొప్ప కుటుంబం. మా తండ్రిగారు ధర్మదాతగా మంచి పేరుప్రతిష్టల్ని తెచ్చుకున్నారు. అంతటి ఐశ్వర్యవంతులం ఆఖరికి చాలా హీనస్థితికి వచ్చేసేం. అదే మా ఖర్మ!

మా తండ్రిగారు పోయేటప్పటికి నాకు ఇరవై సంవత్సరాలు, నా తమ్ముడు చక్రవర్తికి పదిహేడు సంవత్సరాలు..."

ఒక్క విషయాన్నీ దాచకుండా అన్నీ వివరంగా భూషణం చెప్పేసేడు. తన జీవిత నాటకంలో తటస్థపడిన వ్యక్తులు వాళ్ళు నిర్వహించిన పాత్రను తెలియజేసేడు. వినోదమూర్తి చాలా శ్రద్ధగా

అన్నీ విన్నాడు. అతడి అంతరంగంలో వాళ్ళపై జాలి, అనురాగం మరింత ఎక్కువకాజొచ్చింది. ఆఖరు భాగం విశాలాక్షి చెప్పనారంభించింది. ఆసరికే భూషణం గొంతుక గాద్గదికమైంది. కండ్లలో నీటిపొర కమ్మింది

"బాబూ! ఆఖరికి మరే దిక్కుతోచక, గౌరవంగా మరి బ్రతుకలేక అందరం ఆ కాళరాత్రి చనిపోవడానికి యత్నించేము. ఆ టీలో విషం కలిపి త్రాగడానికి సిద్ధంగా ఉన్న సమయంలో దేముడు పంపిన దూతలా నువ్వు వచ్చి మా తలుపుతట్టి మా జీవితంలోకి ప్రవేశించి మమ్మల్ని బ్రతికించేవు. అందుకే నీకానాడు నువ్వడిగిన ఆ టీ ఇవ్వక పారబోసాం మళ్ళీ టీ కాచి ఇచ్చేను.

ఆ మరునాడు కిరాణా కొట్టువాడు, పాలవాడు వచ్చి మమ్మల్ని అవమానపరుస్తుంటే మేము ఏమీ చేయలేని సంకటస్థితిలో ఉన్నప్పుడు నువ్వు వచ్చి నేర్పుగా మమ్మల్ని ఆదుకున్నావు. వాళ్ళ దూషణల వల్ల నీకప్పుడు మా పరిస్థితి కొంత తెల్సిందనుకుంటాను. అందుకే నీ మనస్సంతట్నీ మాపై జాలితో, ప్రేమతో నింపుకుని మమ్మల్ని ప్రతిక్షణం రక్షించుకుంటూ, మమ్మల్ని ఉద్ధరించి ఇంతవాళ్ళను చేసేవు. ఈ జన్మలోనేకాదు, వచ్చే జన్మలోకూడ నువ్వు చేసిన మేలుకు నీ ఋణం తీర్చుకోలేము. నీవంటి ఉదారుడు, ఉత్తముడు ఈ ప్రపంచంలో ఉండడం చాలా అరుదు. నువ్వు ఆనాడు మా ఇంటికి చేరడం మేము మళ్ళీ బ్రతకడం కోసమే—నువ్వు మా మధ్యన ఇన్నాళ్ళుండి మమ్మల్ని కాపాడడం మేము గత జన్మలో చేసుకున్న సుకృతమే!"

"అత్తయ్య కాస్త ఆగండి! నన్నింతగా పొగిడేయకండి. మీరాస్థితిలో ఉండడం తెల్సి నా మనస్సు చలించి, తోటి మానవుడుగా చెయ్యవలసిన సహాయం చేసేను అంతే. ఇందులో మీరాశ్చర్యపోవాల్సినంత గొప్పదనం ఏమీలేదు. అందుకే ఇందులో ఎవ్వరూ ఎవ్వరికీ ఋణపడి ఉండవల్సిన అవసరంలేదు. ఏం మావయ్యా మళ్ళీ ఆ సినిమాహాలు, ఆ రైసుమిల్లు కావాలా? చెప్పండి ప్రయత్నంచేసి ఆ సినిమాహాలు కొనిపెడ్తా. పాడైన ఆ రైసుమిల్లుల్లో కొత్త యంత్రాలను కొని అమర్చి మిల్లుని పునరుద్ధరించమన్నారా చెప్పండి. మీరు జాగ్రత్తగా వాటిని నిర్వహించగలరని మీకు అనిపిస్తే చెప్పండి, తప్పక వాటిని మీకు సంపాదించిపెడ్తా."

"వద్దు నాయనా! వద్దు—నాకా పేరాశలేదు. నేను వాటిని సరిగా నడపలేను. ఆ సినిమాహాలు ఆ రామలింగంవద్దే ఉండనీ. మంచికో చెడ్డకో దగ్ధమైన ఆ మిల్లు అలాగే ఉండిపోనీ. నువ్వు చూపిన ఈ మార్గమే నాకు సరైనదిగా తోస్తోంది. ఈ జీవితంలో మేము ఘనంగా బ్రతకడానికి ఈ వెజిటబుల్ ఫారమ్, ఈ ఫౌండ్రీ చాలును. కాని వీటిమీద నువ్వెంత మదుపు పెట్టావో, నేను ఎలా ఆ డబ్బును నీకు తిరిగి ఇవ్వాలో నాకు తోచడంలేదు. నువ్వు చెప్పవాయె. ఏమడిగినా పక్కా వ్యాపారస్థుడివని పరిహాసంగా అనేసి తప్పుకుంటావు. నా బాధ నువ్వెరగవు



'ఎర్ర గులాబీ'లో శ్రీదేవి

జీవిత మాధుర్యం

నన్నేం చెయ్యమన్నావు చెప్పు బాబూ!" భూషణం వేడుకున్నాడు.

వినోద్ గంభీరంగా వాళ్ళిద్దరివైపు చూచేడు.

"మనలోమాట — మీమీద, మీ కుటుంబం మీద నాకెంతో మమకారం కల్గింది. మరిదంతా భగవంతుని ఆదేశమేమో! మీరంతా నా రక్తసంబంధీకులే. మీరు నిజంగా నా తల్లి సోదరులే. అత్తయ్య నా కన్నతల్లి కన్నా ఆప్యాయతలో ఏమీ తీసిపోదనే భావన నా రక్తంలో జీర్ణించుకుపోయింది. నా హృదయం పదే పదే అదే చెప్తోంది. నేను ఈ ఫారమ్‌లోను, ఈ ఫౌండ్రీలోను పెట్టిన డబ్బు గురించి మీరేమీ చింతపెట్టుకోకండి. నాకా ఆర్థికస్తోమత వుంది. మీరు మళ్ళీ మీ కాళ్ళమీద బలంగా నిల్చున్నప్పుడు, నాకు అవసరం కల్గినప్పుడు తప్పక నేను అడిగి తీసుకుంటాను. అందుచేత ముందు మీరు ఈ వ్యాపారాన్ని బాగా అభివృద్ధి చేసుకుందుకు ప్రయత్నించండి. నా సహాయ సహకారాలు మీకెప్పుడూ వుంటాయి."

వాళ్ళిద్దరి ముఖాలలోను ఏదో సందిగ్ధత, అసంతృప్తి, సన్నని బాధ స్ఫురించడం వినోద్ గమనించేడు. కారణం కాస్త గ్రహించేడు.

"ఏమిటి మీరు సంకోచిస్తున్నారు? ఇది దానమనుకుని యెంత దగ్గిరవాడినైనా స్వీకరించడానికి మనస్సు అంగీకరించడంలేదా?"

జవాబు చెప్పలేక - భూషణం, విశాలాక్షి తలలు దించుకున్నారు.

వినోద్ నిట్టూర్పు విడచి -

"సరే — మీ ఆత్మాభిమానాన్ని నేను కాదనను. ఒకలా చేయండి — ఈ సంవత్సరం పూర్తవనీండి. అప్పటికి వ్యాపారం ఒక తీరుకు వస్తుంది. వచ్చే సంవత్సరం నుండి నికరలాభంలో అయిదోవంతును, నాపేర ఈ ఊరులోనే ఓ బ్యాంకు అకౌంటు ఓపెన్‌చేసి దానిలో జమకడ్తూ వుండండి. నాకవసరం కల్గినప్పుడు ఆ డబ్బును తీసుకొంటూ వుంటాను — సరేనా?"

ఈ మాటతో భూషణం, విశాలాక్షిల ముఖాలు వికసించేయి. వినోద్ అది గమనించి సన్నగా నవ్వుకున్నాడు.

"అలాగే బాబూ ఆవిధంగానే చేస్తుంటాము. మాకు కొంత తృప్తి కల్గుతుంది," అన్నారు.

"అబ్బాయి! వినోద్ — నిన్నో విషయం అడగాలనివుంది. నువ్వు అన్యథా భావించకూడదు. నీకు చెప్పాలనివుంటేనే చెప్పు. ఏ కారణంచేతనైనా చెప్పడానికి ఇష్టంలేకపోతే చెప్పనవసరంలేదు - మేము ఏమీ అనుకోము."

"ఏమిటది మామయ్యా?"

"మీదే ఊరు — నీకెవరున్నారు — నీ స్థితిగతులేమిటి — నువ్విలా ఒంటరిగా ఎందుకు తిరుగుతున్నావు? నీ విషయాలేమీ మాకు తెలియవు. నువ్వు చెప్తే తెల్సుకోవాలనుంది."

ఒక్క నిముషం వినోదమూర్తి ఆలోచించి ఇలా చెప్పేడు.

"నా పేరు నిజంగానే వినోదమూర్తి. నాకు తల్లిమాత్రముంది. ఆమె పేరు కమలాదేవి. మా ఇంటి పేరు మేడిచెర్ల. నా తండ్రి ఎనిమిదేళ్ళ క్రితం పోయేరు. నాకో పదిహేనేళ్ళ చెల్లెలుంది. వనజలాగే చురుగ్గా ఉల్లాసంగా ఉంటుంది. అందుకే ఆనాటి రాత్రి వనజను చూడగానే నా ఒక్కగానొక్క చెల్లెలు వాసంతినే చూస్తున్నాననుకున్నాను. నాకు అప్తులు, మా శ్రేయస్సును కోరేవారు, నా వ్యాపార విషయాలన్నీ చూస్తున్నవారు నా స్వయం మేనమామ నందనరావు గారున్నారు. అతని నివాసం హైద్రాబాదులోనే. నేను హైద్రాబాదులోనే ఎమ్. ఎస్‌సి. పాసయ్యేను. మాకు కొన్ని ఇంజనీరింగు కార్ఖానాలున్నాయి. వాటి యాజమాన్యం చాలమటుకు నాదేగాని, పర్యవేక్షణ మాత్రం నా మేనమామది.

నేను అప్పుడప్పుడు నా వ్యాపార బాధ్యతలన్ని నా మేనమామమీద వదిలేసి స్వేచ్ఛగా ఇలా నా మోటారుసైకిలుని, నా బ్యాంకు పాసుబుక్కును తీసుకుని తిరుగుతుంటాను. ఈ విధంగా ఆంధ్రదేశమంతా చూసినట్లవుతుంది. నాకదో సరదా. నా తల్లికి నేనంటే ప్రాణం. రెండు నెలల క్రితం నేను మా ఊరికి వెళ్ళి మా అమ్మగార్ని చూసి వచ్చేను ఇక్కడ పనులుండిపోయేయని నాల్గు రోజులుండి వచ్చేసేను."

"బాబూ నీ మనస్సుకు ఏమైనా కష్టం కల్గిస్తే నన్ను క్షమించు," అని రాజభూషణం ప్రాధేయపడ్డాడు.

"అదేమిటండి — పెద్దవారు మీరలా అనకూడదు. మీ వివరాలన్ని చెప్పినప్పుడు నా సంగతి మీకు చెప్పడం సబబుకదా."

"బాబూ — మరో విషయం కూడా ఉంది," అంది విశాల కాస్త మొహమాటపడ్తూ.

"అదేమిటత్తయ్యా — చెప్పండి."

"అదే మా లావణ్య సంగతి. లావణ్య నిన్ను ఎంతగానో ప్రేమిస్తోంది. నీ మనస్సుకూడ తెల్సుకుందామని. నీ కిష్టమైతే మీ మామయ్య హైద్రాబాదు వెళ్ళి మీ అమ్మగారితోను, మీ మేనమామగారితోను మాట్లాడివస్తారు — ఏమంటావు బాబూ?"

[34వ పేజీ చూడండి]

పెరుగుతున్న సంవత్సరాలు
కాల్షియం-శాండోజ్®
సంవత్సరాలు






పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి. పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది.

మీ పాపకి గనక, పెరుగుతూన్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు. అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి. రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్టమైన ఎముకలనూ రూపొందిస్తాయి. విటమిన్ సి, డి మరియు బి[12]తో పటిష్టం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్లల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెపీలా సువాసన ఉంది.

కాల్షియం-శాండోజ్ స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది, ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.



కాల్షియం-శాండోజ్®
గట్టిపళ్ళు, పటిష్టమైన ఎముకల కోసం

SANDOZ

daCunha/CS/26 TEL



'గంధర్వ కన్య'లో జయమాలిని

కోడిపందెంలో ఓడిపోయిన మోహన్‌బాబు

ఆర్టిస్టు అయ్యాక శ్రీ మోహన్ బాబు పండక్కంటూ స్వగ్రామం వెళ్లింది ఈ సంక్రాంతికే. ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేసిన మోహన్‌బాబుగారికి ఆటలంటే బలే సరదా.

దర్శకుడిగా ప్రేమ్‌కుమార్ !

ఆర్టిస్టుగా, సహకార దర్శకుడిగా అనుభవాన్ని సంపాదించిన ప్రేమ్‌కుమార్ కొత్త ఏడదికి ప్రమాణస్వీకారం చేసారు జనవరి [illegible]. పీస్

సినిమా విశేషాలు

అల్లురామలింగయ్య, గోకిన రామారావు, బాబూ జెనర్జీ, రాంమోహన్, కె. వి. చలం, ప్రసన్నరాణి, జయమాలిని మరియు నాగేష్ ముఖ్య పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి రచనను ప్రేమ్‌కుమార్, పాటలను సి. నారాయణరెడ్డి, సంగీతాన్ని చక్రవర్తి, కెమెరాను రామారావు, కూర్పును శీనుకుమార్ సమకూరుస్తున్నారు.

మైకంలో మునిగిన ఇన్‌స్పెక్టరు

లెక్కల తనిఖీ అంటూ అమాంతంగా కొంపమీదికి వచ్చిపడి హడావుడి చేస్తున్న ఇన్‌స్పెక్టరు మనసు మళ్ళించడానికి సమ్మోహనాస్త్రంగా సరసాంగి బేబీని ప్రయోగించాడు, పంచాయితీ ప్రెసిడెంటు రాయుడు. ఆటపాటలతో అలరించడంలో అందెవేసిన చెయ్యి—బేబీ — ఇన్‌స్పెక్టర్ నొక ఆట పట్టించింది.

"ఏమంత తొందర — కాసింత ఆగరా !
కడసందె కాలేదు — కాలేదురా !
పడకిల్లు సరిచేసి — రాలేదురా !"

బేబీ హావభావ విలాసాలను చూసి ఉక్కిరి బిక్కిరైన ఇన్‌స్పెక్టరు, మైకంలో మునిగాడు.

"పెదవికి గిలిగింత కలగనీ
పయ్యెదకున్న ఓపిక తొలగనీ
మరులేమొ మరికొంత పొంగనీ
మనసేమొ మరునికి లొంగనీ
అందాక — అందాక — ఆగరా !"

సరససల్లాపాలేకాక సపర్యలుకూడా సాగించింది బేబీ !

"పరువపు పన్నీరు చిలకనీ
సరసపు సిరిగంధ మలదనీ
వలపులకై దండ వేయనీ
తలపుల తాంబూలమీయనీ
అందాక - అందాక — ఆగరా !"

బేబీ ఘట్టిన నాగస్వరానికి ఇన్‌స్పెక్టరు పాపరాజులాగా ఆడాడు. తన్మయత్వంతో చిందులేస్తూ ఆమె వెంటపడ్డాడు.

రాయుడు నెమ్మదిగా తన పుస్తకాలన్నీ కైవసం చేసుకొని అవతలకు దాటించాడు.

ప్రేక్షకులకు హుషారుకొలిపే ఈ ఖుషి పాటను సి. నారాయణరెడ్డి రచించగా, చక్రవర్తి సంగీతం సమకూర్చారు.

ఛాయ—జి. కె. రాము, కళ — కళాధర్, ఎడిటింగ్—జి.జి. కృష్ణారావు, నిర్మాత—శ్రీ డి.వి.ఎస్. రాజు.

కృష్ణంరాజు....జయప్రద నటిస్తున్న రంగూన్ రౌడీ

1978 లో అద్వితీయ విజయాన్ని చవిచూచిన చిత్రం విజయమాధవీ పిక్చర్స్ వారి "కటకటాల రుద్రయ్య."

ఆ సంస్థ ప్రారంభించనున్న మరో మాస్ మసాలా వున్న చిత్రం "రంగూన్ రౌడీ."

శ్రీ కృష్ణంరాజు ప్రధాన పాత్రను పోషిస్తున్న ఈ వర్ణ చిత్రంలో "అందాల సుందరి" కుమారి జయప్రద కథకు నాయికగా నటిస్తున్నది.

"అగ్రదర్శకుడు శ్రీ దాసరి కథ... మాటలు ... చిత్రానువాదం ... దర్శకత్వం నిర్వహిస్తున్న ఈ చిత్రానికి జె. వి. రాఘవులు సంగీతాన్ని, కె. ఎస్. మణి ఛాయాగ్రహణాన్ని, జి. జి. కృష్ణారావు కూర్పును, భాస్కరరాజు శిల్పాన్ని చేబూనారు.

'అందడు—ఆగడు'లో కృష్ణంరాజు



ఆశపడ్డారట, వెంటనే తన మిత్రుల ద్వారా మాంచి కోడిని సంపాదించి పందానికి దిగారట. పోలయ్య అనే పేదోడి కోడిమీద తన కోడిని వేశారట. పుష్టిగావున్న మోహన్‌బాబుగారి కోడిని చూచి, బలహీనంగావున్న తన కోడిమీద వెయ్యొద్దని కోరాడట పోలయ్య. బుద్ధిబలం వుండాలేగానీ నీ కోడే గెలుస్తుంది. జయాపజయాలు దైవాధీనాలు అని నచ్చచెప్పి పోటీని ప్రారంభించారట మోహన్‌బాబు. మోహన్‌బాబుగారన్నట్టే పోలయ్య కోడే గెల్చిందట. జరిగిన సంఘటనకు భయపడుతున్న పోలయ్యను పిలిచి, భుజం తట్టి, ''ఇప్పుడేమంటావ్. జయాపజయాలు మన చేతుల్లో లేవని ఒప్పుకుంటావా?'' అన్నారట మోహన్‌బాబు. మోహన్‌బాబు పెద్దమనసుకు మనసులోనే జోహారులర్పించాడట పోలయ్య.

త్రిమూర్తీ ప్రత్యేకత

భారీ సెట్టింగులు వేయకుండానే చిత్రాలు శరవేగంగా తయారవుతున్న ఈ స్పీడ్‌యుగంలో పది కాస్ట్లీ సెట్టింగ్స్ వేసి తమ చిత్రాన్ని షూట్ చేస్తున్న త్రిమూర్తీ కంబైన్స్ అధినేతలు శ్రీ బాబ్జీ, శ్రీ యు. సూర్యనారాయణబాబులను ఎంతేని అభినందించాలి. ఇటీవల వాహినిలో దాదాపు లక్షరూపాయలు ఖర్చుపెట్టి ఒక సెట్ వేసి హీరో కృష్ణ, జయప్రద మరో వందమంది పాల్గొనే కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. డిశంబర్ 25న ప్రారంభమైన ఈ చిత్రం షూటింగ్ పూర్తయ్యేవరకు ఆగకుండా జరుగుతూనేవుంటుంది. ఇప్పటికి సగం చిత్రం పూర్తయింది.

క్రైమ్ చిత్రాల కింగ్ శ్రీ కె. యస్. ఆర్. దాస్ దర్శకత్వంలో కొత్తపుంతలు త్రొక్కుతున్న ఈ క్రైమ్ సెంటిమెంటల్ చిత్రంలో శ్రీ కృష్ణ, జయప్రద, సత్యనారాయణ, నాగభూషణం, మోహన్‌బాబు, పద్మనాభం, త్యాగరాజు, రావి కొండలరావు, ప్రసాద్‌బాబు, భీమరాజు, జగ్గారావు, జయమోహన్, జయమాలిని ముఖ్య తారాగణం.

శ్రీ భమిడిపాటి సంభాషణలను, శ్రీ సత్యం స్వరాలను, శ్రీ పుష్పాల గోపీకృష్ణ ఛాయాగ్రహణాన్ని, శ్రీ యన్. ప్రకాశం కూర్పును, శ్రీ యం. జయదేవ్, శ్రీ బి. యల్. వి. ప్రసాద్ కో-డైరెక్షన్ను, శ్రీ సత్యం ప్రొడక్షన్ను నిర్వహిస్తున్నారీ చిత్రానికి.

''దేవుడే దుర్మార్గుడా?'' చిత్రానికి దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు ప్రేమ్‌కుమార్. ఆపత్సమయంలో తనను ఆదుకొన్న, ఆత్మీయతతో తనను అభిమానించిన, ప్రేమతో తన పురోభివృద్ధిని కాంక్షించిన శ్రీ క్రాంతికుమార్, శ్రీ కె. రాఘవేంద్రరావు, శ్రీ యు. విశ్వేశ్వరరావు, శ్రీ సి. నారాయణరెడ్డిగార్లను శాలువలతో కప్పి, ఉచితరీతిని సత్కరించి తన మనఃపూర్వక కృతజ్ఞతలు వెల్లడించారు ప్రేమ్‌కుమార్, చిత్రం రికార్డింగ్ రోజున. మురళీమోహన్, సత్యనారాయణ, గిరిబాబు, నాగభూషణం,

''ప్రెసిడెంటు పేరమ్మ'' లోని ప్రై రసవత్తర సన్నివేశంలో గోకిన రామారావు, మంజుభార్గవి, సారథి నటించారు. చిత్రాన్ని ఆద్యంతం వినోదాత్మకంగా రూపొందించారు, దర్శకులు శ్రీ కె. విశ్వనాథ్.

కవిత, నూతన్‌ప్రసాద్, రాజబాబు, రమాప్రభ, సాక్షి రంగారావు, రమణమూర్తి, కె. వి. చలం, భీమరాజు, సి. హెచ్. కృష్ణమూర్తి తదితర తారాగణం. రచన — దాసం గోపాలకృష్ణ,



'పెద్దిల్లు—చిన్నిల్లు'లో దాసరి, దీప

ఈ చిత్రంలో దీప, రావు గోపాలరావు, ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు ముఖ్య తారాగణం. శ్రీ వడ్డె శోభనాద్రిరావు నిర్మాత. శ్రీ వడ్డె రమేష్ నిర్మాణత.

సురేష్ సంస్థలో నలుగురు దర్శకులు

ప్రజల సంస్థగా ప్రఖ్యాతిబడసిన సురేష్ సంస్థలో సంవత్సరం పొడుగునా, కథల చర్చ జరుగుతూవుంటుంది. రోజుకు యిరవై గంటలు నిర్మాణ పథకాలపై ఆలోచించడం ... శ్రీ రామానాయుడుకు ఆరంభంనుంచి అలవాటే.

ఈమధ్య ఒకరోజున వాల్మీకి వీధిలో వెలసిన సురేష్ సంస్థకు, ఈ విలేఖరి వెళ్లాడు. ఆరోజున... అక్కడ నలుగురిని(దర్శకులను)ఈ కలం చూసింది.

ఆ నలుగురు ఎవరన — శ్రీ వి. మధుసూదనరావు, శ్రీ బాపయ్య, శ్రీ వాసు, శ్రీ బోయిన సుబ్బారావు. ఈ నలుగురికి 1979లో తమ నిర్మించే చిత్రాలతో దర్శక సంబంధం వుంది, అన్నారు సురేష్ అధినేత.

తెలుగు ... హిందీ చిత్ర నిర్మాణంతోబాటు, ఓ తమిళ చిత్రం గూర్చి శ్రీ నాయుడు ఆలోచన సలుపుతున్నారు.

అక్టోబరులో అక్కినేని చిత్రం

''చిలిపికృష్ణుడు''చిత్రం తరువాత, శ్రీ అక్కినేనితో చిత్రనిర్మాణం జాప్యం గావడానికి, శ్రీ రామానాయుడు చెప్పిన కారణం సమంజసమేఅనిపించింది.

శ్రీ నాగేశ్వరరావుతో చిత్రం అనేసరికి ... ప్రేక్షకులు కొత్తతరహా కథను ఎదురుచూస్తారని ... అలాంటి వెరైటీ వున్న కథ లభించడంలో కాస్త ఆలస్యం జరిగిందని ... అక్టోబరు నుంచి శ్రీ అక్కినేని కథానాయకుడుగా, భారీ వర్ణ చిత్రం ప్రారంభం కాగలదని, శ్రీ రామానాయుడు తెలిపారు.

విదేశాలలో షూటింగు

శ్రీ అక్కినేని నటించనున్న చిత్రంలో కొంత భాగాన్ని, విదేశాలలో చిత్రీకరించేవుద్దేశ్యం శ్రీరామానాయుడుకు లేకపోలేదు. అదే జరిగితే, అక్కినేనిగారి తొలి ఫారిన్ చిత్రం సురేష్ సంస్థదే అవుతుంది.



ఇది విన్నారా?

★ హైదరాబాద్‌లో తెలుగు చలనచిత్ర సుస్థిరత్వం దృష్ట్యా సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అనే సంస్థ స్థాపించబడినట్లు ఇదివరకే తెలిపాను. ఆ సంస్థ అతిత్వరలో "స్టార్ నైట్" నొకదాన్ని ఏర్పాటుచేసి, వచ్చిన వసూళ్లను బ్యాంకులో వేసి, బాధిత ప్రొడక్షన్ వ్యక్తులకు వుపయోగించే ఆలోచనలో వున్నట్లు సంస్థలో ముఖ్య సభ్యుడైన శ్రీ జి వి. కృష్ణారావు తెలిపారు. ప్రొడక్షన్ వాళ్లకు ఈ ప్రొటెక్షన్ చాలా అవసరమే.

★ దర్శక, నిర్మాత శ్రీ బి. విఠలాచార్య బెంగుళూరులో వుండేపుడు రెండు పులిపిల్లల్ని సాకేవారట. వాళ్లింటికి పోవాలంటేనే భయపడే వాళ్లట అందరూ. ఆ తర్వాత పోలీస్ శాఖవారు అభ్యంతరం చెప్పగా, ఆ రెండు పులిపిల్లల్ని జంతు ప్రదర్శనశాల కిచ్చేసారట శ్రీ ఆచార్య.



పాకిస్తాన్ నటి రాణి

★ శ్రీమతి కె ఆర్. విజయ నటించే చిత్రాల్లో పనిచేసే ఆడ, మగ అందరికీ ఒక చక్కటి సౌకర్యం వుంది. అదేమిటంటే ఉదయం షూటింగ్ 9 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 6 గంటలతో ముగుస్తుంది. 6 గంటల తర్వాత షూటింగ్ జరగదు. చిత్ర పరిశ్రమలో ఒక విధమైన ఆఫీస్ వాతావరణాన్ని సృష్టించిన ఘనత శ్రీమతి కె. ఆర్. విజయకు దక్కింది గనుకనే ఆమెను "ఆఫీస్ అమ్మ" అంటుంటారట.

★ కన్నడ నటసామ్రాట్ శ్రీ రాజకుమార్‌తో, గ్లామర్ తార పద్మప్రియ కలిసి నాట్యం చేస్తుంటే, థియేటర్‌లోని ప్రజలు స్క్రీన్‌మీద డబ్బులు విసురుతారట. వారి అభిమానానికి జోహార్లు. కానీ అభిమానం ఇంతగా వెర్రితలలు వెయ్యాలా అని అనుకుంటేనే ఎలర్జీగా వుంటుంది.

— శ్రీనివాస్ ★

జి. వి. జి. పేజీ

చిన్నింట్లో "పెద్దిల్లు-చిన్నిల్లు" షూటింగ్

శ్రీ లక్ష్మీనరసింహా ఇంటర్నేషనల్ వర్ణ చిత్రానికి ఇటీవల క్రిసెంట్ పార్క్‌రోడ్‌లోని తమిళ ఆస్థాన కవి, సుప్రసిద్ధ కణ్ణదాసన్‌గారి భవంతి ఔట్‌హౌస్‌లో ప్రభ పాల్గొన్న కొన్ని సన్నివేశాలను డైరెక్టర్ దాసరి నారాయణరావు చిత్రీకరిస్తున్నారు. షూటింగ్ చూడ్డానికి వచ్చిన కణ్ణదాసన్‌గారి శ్రీమతి, ప్రభను కలుసుకొని. ఆ చిత్రంలో ఆమె పాత్ర ఎలాంటిదని అడిగారు. ఆ చిత్రంలో హీరో దాసరిగారికి ఇద్దరు భార్యలని, తాను పెద్ద భార్య పాత్ర ధరిస్తున్నానని, చిన్నిల్లు దీపదని చెప్పింది ప్రభ. "ఓహో! మీది పెద్దిల్లు అన్న మాట. ఐతే, షూటింగ్ ఇక్కడ ఈ చిన్నింట్లో జరుగుతూందన్న మాట!" అన్నారు కణ్ణదాసన్ సతీమణి నవ్వుతూ. ఆ తర్వాతగాని

ప్రభకు తెలిసిందికాదు - ఆమె కణ్ణదాసన్‌గారి చిన్న భార్య అని!

ఎం. కె. మావుళ్ళయ్య నిర్మించే "పెద్దిల్లు-చిన్నిల్లు" వర్ణ చిత్రం షూటింగ్ పూర్తయింది. సత్యం సంగీత దర్శకుడు. కె. ఎస్. మణి ఛాయాగ్రాహకుడు. నందం హరిశ్చంద్రరావు సహకార దర్శకుడు. ఎన్. ఆర్. రేలంగి సహదర్శకుడు.

ఆనందమోహన్ దర్శకత్వంలో మరో చిత్రం

ఆర్. వి. ఎస్. రామస్వామి నాటకం "గాలివాన"ను సురేంద్ర ఆర్ట్స్ పతాకంలో డి. హనుమాన్లు నిర్మిస్తున్నారు. బోసుబాబు, విజయకృష్ణ, గోకిన రామారావు, నేవల్ రవి, ఝూన్సి, సత్యవాణితోపాటు లోగడ ఆ నాటకంలో పాల్గొన్న కొందరు కళాకారులకు కూడా అవకాశం కల్పిస్తున్నారు. పాటలు: కోపల్లె శివరాం. సంగీతం: పెండ్యాల. ఛాయ: మోహన్‌కృష్ణ. కూర్పు: రవి. ఫిబ్రవరి 24 నుండి ముప్పైరోజులపాటు పెద్దాపురంలో జరిగే ఒకే షెడ్యూలులో పూర్తయ్యే ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఆదిరాజు ఆనందమోహన్. సహకారం: చక్రవర్తి.



'కథ మారింది'లో ఈశ్వరరావు, కె. విజయ

కొమ్మినేనికి మరో చిత్రం

వాహినీ స్టూడియో 5వ ఫ్లోర్‌లో చంద్ర మోహన్ సుయోధనుని వేషంలో ఉండడం చూసి, "మీరు డైరెక్ట్ చేస్తున్న శ్రీ సీతారామా ఆర్ట్ పిక్చర్స్ కలర్ చిత్రం సాంఘికం కదా?" అని అడిగాను డైరెక్టర్ కొమ్మినేని శేషగిరిరావుని. "ఒక స్టేజ్ సాంగ్ పిక్చరైజ్ చేయబోతున్నాం. అందుకే ఆ గెటప్," అన్నారాయన నవ్వుతూ. యు. ఎస్ ఆర్. మోహనరావు నిర్మించే ఈ చిత్రానికి ఫిబ్రవరి 10న ప్రారంభోత్సవం జరిగింది. సత్యనారాయణ, మాధవి, రాజ్‌బాబు, చిట్టిబాబు, జయమాలిని, పుష్పకుమారి, నిర్మల ఇతర పాత్రధారులు. జంధ్యాల రచయిత. ఛాయ, సంగీతం, కూర్పు, శిల్పం శాఖలను మోహనకృష్ణ, జె. వి. రాఘవులు, ఆర్. హనుమంతరావు, వాలి నిర్వహిస్తున్నారు.

కె. ఎస్. రెడ్డి దర్శకత్వంలో డైరెక్టర్ గోపీనాథ్

కె. ఎస్. రెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. కమలారెడ్డి నిర్మించే "మనిషి - మృగము" వర్ణ చిత్రానికి ఎం. ఎస్. గోపీనాథ్ కథ సమకూర్చడమేకాకుండా, కృష్ణమోహన్‌తో కలిసి సంభాషణలు రాస్తూ, ఒక ముఖ్య పాత్రను ధరిస్తున్నారుకూడా. కమల్ చిత్ర మూవీస్ పతాకంలో తయారౌతున్న ఈ చిత్రానికి ఇటీవల సాతనూర్ డామ్ వద్ద వారంరోజులపాటు జరిగిన షూటింగ్‌లో నరసింహరాజు, కవిత, జగ్గయ్య, గిరిబాబు, జమున పాల్గొన్నారు. సత్యం సంగీతం, బి. ఎస్. హరిదాస్ ఛాయ, కందస్వామి కూర్పు, ఎస్. పి. రంగారావు సహకార దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

'మరో సీత కథ'లో ఒక దృశ్యం





'బంగారు చెల్లెలు'లో శోభన్‌బాబు, జయసుధ

గంధర్వ కన్యలో మాధవికి పరాభవం

మాధవి ఆగ్రహంతో మందిరంలోకి వచ్చి, ''చిత్రలేఖా! నువ్విక్కడ ఒక్కక్షణముండడానికి వీల్లేదు. వెళ్ళు!'' అంది. ఎందుకని కారణ మడిగింది చిత్రలేఖ. ''ఆశ్రయం పేరుతో మా మందిరంలో ప్రవేశించి, నీ వగలూ వయ్యారాలూ ఒలికించి, అన్నం పున్నెం ఎరుగని నా కన్నతండ్రి మీద నీ తళుకుబెళుకులు ప్రయోగించి, ఆయన్ని వలలో వేసుకున్నావ్. మచ్చలేని మా రాజవంశానికే మచ్చతెచ్చిపెట్టావ్. ఈ మందిరంలో నీకు స్థానంలేదు. పో బైటికి,'' అంది మాధవి.

''నన్ను పొమ్మనడానికి నువ్వెవరు?''

''ఈ దేశానికి కాబోయే రాణిని.''

''నువ్వు కాబోయే రాణివైతే, నేను మహారాజుకే మహారాణిని.''

''ఛీ! పాపచింతతో పరపురుషుడికి శరీరాన్ని అర్పించుకోవడం గర్వకారణం కాదే. ఆడజన్మకే ఘోరమైన అవమానం''

''నోర్ముయ్!'' అంటూ చిత్రలేఖ మాధవిని

''హరిజన్''లో ఒక దృశ్యం



* జి. వి. జి. పేజీ *

కొట్టింది. తిరిగి కొట్టేంతలో విక్రమవర్మ ప్రవేశిస్తూ, ''మాధవీ! దించు చెయ్యి,'' అన్నాడు

దాంతో చిత్రలేఖ మరింత ధైర్యంతో ''మరోసారి నా విషయంలో జోక్యం చేసుకున్నావా- నిన్ను సజీవసమాధి చేస్తాను. పో ఇక్కడ్నించి,'' అంటూ నెట్టింది. మాధవి కింద పడి, తండ్రివైపు దీనంగా చూసింది.

''ఇంకెప్పుడూ ఇలా జరక్కుండా ప్రవర్తించు,'' అంటూ విక్రమవర్మ, చిత్రలేఖతో వెళ్లిపోయాడు.

''ఓ—కే!'' అని దర్శక నిర్మాత బి. విఠలాచార్య అనగానే ప్రభ లేచి నిలుచుంది. రాజనాలతో అక్కడికి వెనుతిరిగి వచ్చిన మంజు భార్గవి ''దెబ్బతగిలిందా?'' అని అడిగితే ప్రభ ''లేదు,'' అంది నవ్వుతూ.

విఠల్ ప్రొడక్షన్స్ ''గంధర్వకన్య'' వర్ణ చిత్రంలో నరసింహరాజు, త్యాగరాజు, మిక్కిలినేని, ముక్కామల, సారథి, బాలకృష్ణ, నాగరాజు, శ్రీకాంత్, రాజారెడ్డి, శేషగిరిరావు, గణేశ్, ఏచూరి, డి. రామారావు, ఎ. ఎల్. నారాయణ, జయమాలిని, శివకుమారి, కల్పనారాయ్, జానకి, బిందుమాధవి, రాజకుమారి తారాగణం. మాటలను జి. కె. మూర్తి, కర్పూరపు ఆంజనేయులు — పాటలను సి. నారాయణరెడ్డి, జి. కె మూర్తి, దుత్తలూరి రామారావు రాశారు. విజయాకృష్ణమూర్తి సంగీతం, గోఖలే శిల్పం, హెచ్. ఎస్. వేణు ఛాయ ఇతర ఆకర్షణలు.

''ముత్తయిదువ''లో సుమంగళి

ఖిన్న వదనంతో వచ్చిన రవిని చూసి సుధ ''ఏమండీ! మీ అన్నయ్యతో మాట్లాడారా? ఏమన్నారు? హుఁ... ఏమంటారు? ఒకసారి సౌభాగ్యాన్ని పోగొట్టుకున్న ఆడదానికి మళ్ళీ వాటిని పొందే అదృష్టం లేదన్నారు. సాంప్రదాయమూ అంగీకరించదనీ, పరువుప్రతిష్టలకు అలాంటి పెళ్ళి ఒక తీరని కళంకం అనీ అన్నారు,..అంతేనా? మీ ప్రయత్నాన్ని లోకం ఆమోదించదని నాకు ముందే తెలుసు. నాకోసం మీరు మీ అన్నయ్యకు దూరం కావద్దు. ఈ జన్మకి నన్నిలా వుండిపోనివ్వండి. నా రాత మార్చడానికి ప్రయత్నించకండి,'' అంది డగ్గుత్తికతో.

''సుధా! ఎవరికి ఇష్టంవున్నా లేకపోయినా— నిన్ను నా దాన్ని చేసుకోడానికే మనస్ఫూర్తిగా నిశ్చయించుకున్నాను. అన్నా వద్దూ, ఐశ్వర్యమూ వద్దు. నువ్వు లేని ఈ లోకమే నాకొద్దు. ఇది త్యాగం కాదు. పరోపకారం అంతకన్నా కాదు. నా జీవిత భాగస్వామిని నేను ఎన్నుకుంటున్నాను. అడ్డుపడే అధికారం ఎవ్వరికీ లేదు. నువ్వు నాలోకం సుధా! నువ్వే నా ప్రాణం,'' అంటూ తులసికోటలోని కుంకుమతీసి, ఆమె నుదుట తిలకం పెడుతూ, ''ఈ తులసిమాత సాక్షిగా ఈనాటి నుంచీ నువ్వు సుమంగళివి సుధా! ఈ బొట్టొకటే, నేనొకటికాదు. ఆ దేవుడు నాకోసం అందమంతా రాసిపోసి, నిన్ను సృష్టించాడు. నా ప్రేయసిని చేశాడు,'' అంటూ ఒక పుష్పంతీసి తలలో తురిమి, ఆమెను అక్కున చేర్చుకున్నాడు.


''కట్'' అని డైరెక్టర్ ఎ. సి. త్రిలోక్‌చందర్ అనగానే కృష్ణ, జయచిత్ర విడిపోయారు. జి. వెంకటరత్నం నిర్మించే ప్రసన్నలక్ష్మి వారి వర్ణ చిత్రానికి అప్పలాచార్య రచయిత. మహదేవన్ సంగీత దర్శకుడు. విశ్వనాథరాయ్ ఛాయాగ్రాహకుడు. పి. బ్రహ్మానందరావు సహాదర్శకుడు. కృష్ణమోహన్ సహకార దర్శకుడు.

అసలు పేర్లు

సంగీత అసలు పేరు లత. పేకేటి శివరాప్ః అసలు పేరు పేకేటి శివరామ సుబ్బారావు. కె.ఆర్. విజయ అసలు పేరు దైవనాయిక. కవి కొసరాజు రాఘవయ్య చౌదరి అసలు పేరేమిటో తెలుసా? వెంకటప్పయ్య. ఆయనకు చిన్నతనంలో జబ్బు చేయగా తిరువళ్ళూరు ఆలయంలో ఉన్న వీర రాఘవస్వామి పేరు పెట్టవలసిందని సోదె చెప్పడంతో రాఘవయ్యగా పేరు మారింది కవి నారాయణరెడ్డి ఇంటిపేరు సింగిరెడ్డి. న్యాయంగా ఆయన పేరు ముందు 'ఎస్' ఉండాలి. కాని, 'సి' నారాయణరెడ్డి ఎలా అయ్యారంటే, ఎప్పుడో స్కూల్ రిజిస్టర్‌లో పొరబాటున 'ఎస్' బదులు 'సి' పడింది. అప్పట్నించి అదే అమలులో ఉంది. ఎక్కువగా వెన్నెల మీద పాటలు రాసే ఈయన పుట్టింది పౌర్ణమినాడు. ఈయన తన 14 వ ఏట రాసిన తొలి కవిత ఏమిటంటే — ''ఒకనాడు ఒక నక్క ఒక అడివిలో చేరి, పొట్టకోసరమెటో పోవుచుండె ...''

ఆత్రేయ అసలు పేరు కిళాంబి నరసింహాచార్యులు. మే 7 న జన్మించారు. రవీంద్రనాథ్ టాగూర్ పుట్టినరోజు కూడా మే 7.

వేసవి కాలపు మీ విశ్రాంతి కేవలం కొద్ది గంటల దూరంలోనే ఉంది.



భారత దేశంలోని ప్రతీ ప్రాంతం కూడా వేయి వసంతాల శోభతో మీకు ఆనందం కలగజేస్తుంది. కొద్ది గంటలలోనే అక్కడకు చేరుకోవచ్చు—విమానం ద్వారా.

ఉత్తరం

కాశ్మీర్: నిజమయిన భూతల స్వర్గం. ఇళ్ళ పడవలతో, అపురూపమయిన షికారీలతో, నీటిపైన స్కీయింగ్ క్రీడకు చక్కటి చోటు. హిమాలయాల సుందర దృశ్యాల గురించి వేరే చెప్పవలసిన అవసరం లేదు.
అతి దగ్గరలోని విమానాశ్రయం శ్రీనగర్.

డల్‌హౌసి: హిమాలయాల ప్రారంభంలో అందంగా నెలకొన్న నగరం. చల్లటి ప్రశాంత విశ్రాంతికి చక్కటి స్థలం. అతి దగ్గరలోని విమానాశ్రయం జమ్ము.

ముసూరి: ఉ. ప్ర. కొండలకు ప్రశాంత ముఖద్వారం. షికారుగా దూరాలు నడవటానికి అనువుగా ఉంటుంది. ఇక్కడి రోప్ మార్గం ఒక ప్రత్యేకత. అతి దగ్గరలోని విమానాశ్రయం ఢిల్లీ.

దక్షిణం

ఉదకమండలం: నీలగిరులలోని ఆహ్లాద కరమయిన పర్వత విశ్రాంతి కేంద్రం. యూకలిప్టస్ వృక్షాల సంపద అపారం. అతి దగ్గరలోని విమానాశ్రయం కోయంబత్తూరు.

బెంగుళూరు: 900 మీటర్ల ఎత్తున గల అందమయిన ఉద్యానవన నగరం. ఇక్కడ మకాం పెట్టుకొని కర్నాటక చుట్టు ప్రక్కల సుందర ప్రదేశాలను, కట్టడాలను చూడవచ్చు. కారులో జోగ్ జలపాతం, ఉదకమండలం వెళ్ళిరావచ్చు. ఇక్కడ నుంచి మిగతా భారతదేశానికి విమాన సర్వీసులున్నాయి.

హార్స్‌లే కొండలు: నిర్మలమయిన పర్వత విశ్రాంతి కేంద్రం. చుట్టూ ప్రశాంతమైన ఎర్ర చందనం, యూకలిప్టస్ తోటలు. అతి దగ్గరలోని విమానాశ్రయం బెంగుళూరు లేదా తిరుపతి.

తూర్పు

డార్జిలింగ్: ప్రశాంతమయిన ఈ ప్రదేశం నుంచి హిమాలయాల సుందర దృశ్యాలు లెక్కలేనన్ని. ఇక్కడి నుంచి కాలింపాంగ్, సిక్కిం కూడా వెళ్ళవచ్చు. అతి దగ్గరలోని విమానాశ్రయం బాగ్‌డోగ్రా.

షిల్లాంగ్: పైన్ చెట్ల సుగంధం ఆస్వాదిస్తూ షికారు తిరగవచ్చు. అద్భుతమైన గోల్ఫ్ కోర్సులు, పర్వత దృశ్యాలు. అతి దగ్గరలోని విమానాశ్రయం గౌహతి.

ఇంఫాల్: చెట్లతో నిండిన పర్వతాలు, సరస్సుల మధ్య వున్న అందమైన ప్రదేశం. నిత్యం పచ్చగా ఉండే లోయ. ఇక్కడి విమానాశ్రయం నుంచి భారత దేశంలోని ఏ ప్రాంతానికయినా వెళ్ళేందుకు అనువయింది.

పశ్చిమం

సపుతరా: 1000 మీటర్ల ఎత్తున గల ఆనంద దాయకమైన పర్వత విశ్రాంతి కేంద్రం. చక్కటి వాతావరణం. ఉత్తేజాన్ని కలిగించే సుందర దృశ్యాలు. అతి దగ్గరలోని విమానాశ్రయం అహ్మదాబాదు.

మహాబలేశ్వర్: 1500 మీటర్ల ఎత్తున మరాఠా కోట ఉంది. రాతి దేవాలయాలు, ఉల్లాసంగా ఉండే వాతావరణం. అతి దగ్గరలోని విమానాశ్రయం బొంబాయి.

మౌంట్ అబు: అపూర్వమైన పర్వత విశ్రాంతి కేంద్రం. నక్కి సరస్సు, గోముఖ్, సూర్యాస్తమయ సుందర ప్రదేశం. అతి దగ్గరలోని విమానాశ్రయం అహ్మదాబాదు.

ఎక్కడనుంచి అయినా కొద్దిసేపు విమాన ప్రయాణమే.

ఇండియన్ ఎయిర్‌లైన్స్, అతి వేగంగా వెళ్ళే, అధునాతన విమానాలతో దేశమంతటా వున్న సర్వీసులతో మిమ్మల్ని ప్రతీ చోటుకు తీసుకు వెడుతుంది.

మీ ట్రావెల్ ఏజెంట్ అన్ని ఏర్పాట్లతో మీకు సహాయపడతారు.

పలు ప్రదేశాలకు IA ద్వారా ప్రయాణం చేయండి

ఇండియన్ ఎయిర్‌లైన్స్

జి. వి. జి. పే జీ

సూర్యనారాయణబాబు సమర్పించే రెండు చిత్రాలు

శ్రీ పద్మావతీ ఇంటర్నేషనల్ పతాకంలో రాజాచంద్ర దర్శకత్వం వహించే వర్ణ చిత్రంలో శ్రీధర్, మురళీమోహన్, గుమ్మడి, నూతన్ ప్రసాద్, గిరిబాబు, త్యాగరాజు, సుభాషిణి, సావిత్రి, కె విజయ, రమాప్రభ, భావన పాత్రధారులు. జంధ్యాల సంభాషణలకర్త. ఆత్రేయ గీతాలకు జె. వి. రాఘవులు బాణీలు కూర్చారు. రఘునాథరెడ్డి ఛాయాగ్రాహకుడు. కూర్పు: కోటగిరి గోపాలరావు. సౌండ్ ఎడిటర్ వి. జగదీశ్. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 26 వరకు విజయవాడలో షూటింగ్ జరిగే ఈ చిత్రానికి డాక్టర్ పి. కె. ఎం. ఛటర్జీ నిర్మాత.



'సృష్టి రహస్యాలు'లో మమత, రవికాంత్

సూర్యనారాయణబాబు ఆగస్టు 15న ప్రారంభించే "అల్లుడుగారు" వర్ణ చిత్రంలో చంద్రమోహన్ హీరో మాటలు, పాటలు ఆత్రేయ రాస్తారు శ్రీ పద్మావతీ పిక్చర్స్ పతాకంలో తయారయ్యే ఈ చిత్రం 25 రోజులపాటు జరిగే ఒకే షెడ్యూల్‌తో పూర్తవుతుంది

ఊర్వశి నీవే నా ప్రేయసీ

"జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకూ బెంగళూరులో చివరి షెడ్యూల్ పూర్తయింది," అన్నారు శ్రీధర్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పై పేరున వర్ణ చిత్రాన్ని నిర్మించే బి భరణిరెడ్డి శ్రీ భరణి చిత్ర ఎంటర్‌ప్రైసెస్ పతాకంలో తయారయ్యే ఈ చిత్రంలో మురళీమోహన్, లత, శరత్ బాబు, సుభాషిణి, ప్రకాష్, నాగేష్, గోకిన రామారావు నటించారు వసంతకుమార్ రచయిత

మొనగాడొచ్చాడు

"మా చిత్రానికి 15 సెట్లు వేయవలసి వచ్చింది," అన్నారు కృష్ణ హీరోగా కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో "మొనగాడొచ్చాడు" వర్ణ చిత్రాన్ని నిర్మించే పి. బాబ్జీ. "జనవరి 20 నుంచి ఫిబ్రవరి 3 వరకు హొగెనకల్, ఏర్కాడ్ సుందర ఫిబ్రవరి 15 నుంచి వారంరోజులపాటు చివరి షెడ్యూల్ జరుగుతుంది," అని వివరించారు నిర్మాత ఉప్పలపాటి సూర్యనారాయణబాబు. జయప్రద, సత్యనారాయణ, మోహన్‌బాబు, నాగభూషణం, పద్మనాభం, త్యాగరాజు, అల్లు రామలింగయ్య, భీమరాజు, జగ్గారావు, రావికొండల తారాగణం. భమిడిపాటి రాధాకృష్ణ రచన, సత్యం సంగీతం, ఎస్. కృష్ణారావు శిల్పం, ఎస్. ఎస్. ప్రకాశం – డి. వెంకటరత్నం కూర్పు, ఎం. జయదేవ్—బి. ఎల్. వి. ప్రకాష్ సహదర్శకత్వం నిర్వహిస్తున్నారు. పుష్పాల గోపీకృష్ణ ఛాయాగ్రాహకుడు.


జీవిత మాధుర్యం

[24వ పేజీ తరువాయి]

వినోద్ గతుక్కుమన్నాడు. కాస్త ఆలోచనలో పడ్డాడు.''అత్తయ్యా నేనులావణ్యనుమనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను—కాని నేను పెండ్లి చేసుకుందుకు కాస్త టైమ్ కావాలి. నాకు హైద్రాబాదులో మా కుటుంబ విషయాలలో కొన్ని వ్యక్తిగత ఇబ్బందులున్నాయి. నాకు ఆరు నెలలు వ్యవధి కావాలి. నా వ్యవహారాల్ని నేనే పరిష్కరించుకోవాలి. వివరాలు నన్ను అడగకండి. నన్ను నమ్మి కొన్నాళ్ళ వరకు ఈ ప్రస్తావన మావాళ్ళ దగ్గర తేవద్దు. ఒక్క మాటమాత్రం నిజం—నేను తప్పక లావణ్యను పెండ్లాడుతాను. నేను చెప్పేవరకు మీరు హైద్రాబాదు వద్దురుగాని. ఏం మామయ్యా — నామీద ఏమైనా అనుమానమా ?''

''అదేమిటి బాబూ — నాకే అనుమానాలు లేవు. నిన్ను విశ్వసించకపోతే ఆ భగవంతుడ్ని కూడ నమ్మలేనన్న మాట. నీ ఇష్టమే కానియ్యి,'' అన్నాడు భూషణం తేలికైన మనస్సుతో.

''అలాగే కానియ్యి బాబూ — మాకేమి తొందరలేదు. ఆరునెలలు కాకపోతే సంవత్సరం కానియ్యి ఫరవాలేదు నీ మనస్సులో లావణ్యకు చోటుంది అన్నావు — అదే చాలు. లావణ్యను తప్పక పెండ్లాడుతానన్నావు. అంతకన్న మాకు కావల్సిందేమిలేదు. నా కిప్పుడెంతో సంతోషంగా వుంది బాబూ.''



'కెప్టెన్ కృష్ణ'లో ఒక దృశ్యం

//

తోటలోని తోరణాలు ప్రారంభోత్సవంనాటి నుండి అలానే వున్నాయి. అందంగా వున్నాయికదా అని ఎవ్వరూ తియ్యలేదు. రేపు వినోదమూర్తి జన్మదినమనగా, ఆనాటి మధ్యాహ్నం వనజ, గోపీ, రాజమ్మ రామయ్య సహాయంతో హాలులో రంగురంగుల కాగితాల తోరణాలు, బుట్టలు కడ్తున్నారు. బయటకు వెళ్ళాలని మేడ దిగి వచ్చిన వినోదమూర్తి ఈ సంరంభాన్ని చూసి —

''ఏం వనజా—ఎవరికైనా పెండ్లా? ఎందుకీ ముస్తాబు ?'' అని అడిగేడు.

''చెప్పడానికి సిగ్గు వేస్తుంది కానీండి మీరడుగుతున్నారు, చెప్పాలిగా — నా కేనండి,'' అంది నవ్వుతూ.

''ఓహో అంత దానివయ్యేవన్నమాట— పెండ్లికొడుకెవరో? ఈమారు సిగ్గుపడకుండా చెప్పు.''

''పెద్దవాళ్ళు కుదిర్చిన సంబంధం. నాకింకా తెలీదండి — పెండ్లినాడు చూడాలి,'' అని కిలకిలా నవ్వేసింది.

ద్వారం వద్ద నిల్చున్న లావణ్య నవ్వును ఆపుకోలేకపోయింది.

''ఆహా — పోకిరీ! మీ అమ్మతో చెప్పి ఈ సంవత్సరమే నీకు పెండ్లి చేయిస్తానుండు. అప్పుడు తెలుస్తుంది అమ్మాయి సంగతి అత్తగారు రోజూ కొడ్తుంది — అప్పుడు మజా!''

''బావగారూ! వనజక్కే అత్తగార్ని కొట్టేస్తుంది. అంత పెంకిది. అత్తగారులేని సంబంధం చూడండి,'' అన్నాడు గోపీ.

''ప్రయత్నిస్తా'' అన్నాడు వినోద్.

అప్పుడే వచ్చిన విశాలాక్షి వాళ్ళ మాటల్ని విని వీళ్ళ నవ్వులతో తనూ శ్రుతి కలిపింది.

వినోద్‌కి ఆ ప్రొద్దున్నే పోస్టులో తల్లి దగ్గరినుండి జన్మదిన కానుకగా ఓ చక్కని టెరీవూల్ సూటు, పార్సెల్లో వచ్చింది. దానివెంట మూడు ఉత్తరాలు వచ్చేయి. ఒకటి తల్లి దగ్గర నుంచి, రెండోది మేనమామవద్దనుండి, మూడోది తన మేనమామ కూతురు అరుణాదేవి వ్రాసినది. ఈ మూడు ఉత్తరాలలోని సారాంశము ఒక్కటే. వినోద్ బాగా మారిపోయేడని; ఇల్లూ వాకిలీ, తనవారినికూడ మరచిపోయిన పరిస్థితులు ఆనంద నిలయంలో ఏమున్నాయో వాళ్ళకు తెలియడంలేదని.

[ఇంకా వుంది]



అద్భుతమైన
ఫ్రెంచ్
పరిమళంతో
Lakmé
లక్మే
లేవెండర్ టాల్క్
అసలైన ఫ్రెంచ్ లేవెండర్ పరిమళం. అలా ఎంతో కాలం అలాగే నిలిచే పరిమళం గల లక్మే లేవెండర్ టాల్కం.
Lakmé
లక్మే—అందాన్ని తీర్చిదిద్దేది
లక్మే



తాజాగా...
అందంగా..
లోపరహితంగా రూపొందిస్తుంది
లక్మే
వ్యానిషింగ్ క్రీమ్
ఎంతో హాయిగా, మరెంతో సహజంగా...మేకప్ కోసం ఆదర్శప్రాయమైన బేస్... లక్మే వ్యానిషింగ్ క్రీమ్.
L
Lakmé
VANISHING CREAM
లక్మే—
చర్మసౌందర్యానికి ఏం కావాలో తెలిసినవారలు
లక్మే

బొమ్మల మహాభారతం — కిరాతార్జునీయం — మండపాక సీతారామాంజనేయులు

ప్రారంభం




నవరక్తని, నవశక్తని కలిగించే
నెస్‌కాఫే®
Nestlé
NESCAFÉ
instant coffee
ప్రపంచంలోకల్లా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టెంట్ కాఫీ
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన కాఫీతో
తయారయ్యే ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ



వంటలు

చింతచిగురు గుండ

కావలసిన వస్తువులు చింతచిగురు (లేతఆకు) ఒక కేజి, కందిపప్పు ఒక స్పూన్, మినపప్పు ఒకస్పూన్, జీలకర్ర ఒకస్పూన్ ధనియాలు ఒకస్పూన్, మిరప కాయలు 50 గ్రా, నూనె 50 గ్రా., ఉప్పు తగినంత

తయారుచేయు విధానం – చింత చిగురును గలగలలాడేవరకు ఎండబెట్టి, ఆ తర్వాత గుండకొట్టి, జల్లించి, అందులో చెత్తపదార్థాన్ని తీసివేయాలి కందిపప్పు, మినప్పప్పు, జీలకర్ర, ధనియాలు, మిరప కాయలు, నూనెలో వేయించి, వీటన్నిటినీ కూడా గుండకొట్టాలి చింతచిగురు గుండను కూడా నూనెలో వేయించిన పిదప ఉప్పు కలిసినప్పు గుండతో కలపవలెను


-శ్రీమతి ప్రభామల్లిబాబు

ఆనపకాయతో కోఫ్తా

ఆనపకాయని తొక్కతీసి ఎండు కొబ్బరి కోరంతో కోరుకోవాలి ఆనపకోరు - రెండు కప్పులు సెనగపిండి – ఒక కప్పు - పెద్ద ఉల్లిపాయలు– రెండు వెల్లుల్లిపాయలు – పెద్దది ఒకటి ధనియాలు, అల్లం, జీలకర్ర, లవంగ, దాల్చినచెక్క, ఎండుకారం ఉప్పు కొద్దికొద్దిగా

ఆనపకోరులో సెనగపిండి, ఉప్పు, కొద్దిగా ఎండుకారంవేసి పకోడీల్లా వేసు కోవాలి మిగతా మసలాదినుసులని మెత్తగా రుబ్బుకోవాలి మసాలా ముద్దని ఎర్రగా వాసనవచ్చేలా వేయించి బాగా వేగాక రెండు కప్పుల నీళ్ళుపొయ్యాలి నీళ్ళలో కొద్దిగా ఉప్పు, రెండుటొమేటోలు[యిష్టాన్నిబట్టి] వేసి బాగా వుడికించాలి క్రిందికి దింపి ఆనపకాయ పకోడీలని వేసి ఓ అర్ధ గంట పొయ్యి మీద వుంచి రొట్టెల్లోకి నంచుకుంటే చాలా బాగుంటుంది పకోడీని ముక్క చేసుకుని వీటితోకలిపి నంచుకోవాలి

పసర్లపూడి జయారావు



ఇది స్వస్తిక్ వారి చిహ్నం
Blue
SWASTIK
Detergent
Washing Bar
costs much less
Washes much more
అంటే ఉత్తమ నాణ్యతకు గుర్తు, ఉత్తమ ఉతుకుకు గుర్తు, ఉత్తమ తెలుపుకు గుర్తు
క్రొత్త! నీలిరంగు స్వస్తిక్
డిటర్జెంట్ ఉతికే బార్
దర తక్కువలో తక్కువ..
ఉతుకుతుంది ఎంతో చక్కగ
వెల: కేవలం రూ. 1.22
(స్థానిక పన్నులు అదనం)

డాక్టరు సలహాలు

వి.ఎస్. ఎన్ -ర్ చీరాల

నా వయస్సు 18 సం.లు. నా కంటి క్రింద భాగము మీద నల్లని చారలు పడినవి. అవి ఎలా పోవునో ఎందువలన ఏర్పడునో తెలుప ప్రార్థన.

మానవునకు తగినంత ఆహారం, దానికి సరిపడే వ్యాయామం, వీటి మూలంగా ఏర్పడే అలసట వల్ల కావలసినంత విశ్రాంతి భౌతికంగాను, మానసికంగాను కూడా ఉండటం ప్రకృతి సిద్ధమైనదే. వీటిలో ఏది లోపించినా ముఖ్యంగా మానసిక ఆందోళన, వ్యధ, నిద్ర లేమి మొదలయినవి ఏర్పడటం, తద్వారా ఏర్పడే శారీరక మార్పులలో బాహాటంగా కనుపించేది కంటిలోని అసహజత్వమే. కంటి రెప్పలు వాయటం, కళ్లు లోతుకి పోయినట్లుండటం, నల్లని చారల ఎర్రని గీతలు ఏర్పడటం, మొదలైనవి వీటి వల్ల రాగల మార్పులు. వీటిని పోగొట్టాలంటే పై వాటిని గురించి శ్రద్ధ వహిస్తే చాలును.

ఎస్. ఎస్. కొవ్వూరు

నా వయస్సు 20 సం.లు. నాకు 2సం.లుగా జీర్ణ శక్తి సరిగ్గా ఉండట్లేదు. భోజనం చేయకముందు, భోజనము చేసిన తర్వాతకూడా కడుపు ఉబ్బరముగా ఉంటుంది. నరినొప్పిగాను, మంటగాను ఉంటుంది.

జీర్ణశక్తి సరిగ్గా లేకపోవటం, కడుపు ఉబ్బరం, నొప్పి మొదలయిన లక్షణాలతోపాటు 'మంట'గా కూడా ఉండటం మీకు 'గ్యాస్ట్రైటిస్' (అంటే కడుపు అంతర్భాగంలోని మ్యూకస్ పొర వాపు చెందటం) ఉన్నదని, అది కడుపులో 'ఆమ్ల' ప్రమాణం ఎక్కువ అవటంవల్ల వచ్చిందనీ తెలుస్తున్నది.

ఆహారం క్రమం తప్పకుండా నిర్ణీత సమయాలలో తీసుకోవటం, ఆహారం కొద్దికొద్దిగా పలు మార్లు భుజించటం, కారం—పులుపు మొదలయినవి తగ్గించటం, ఎక్కువ పాలు, పండ్లు వాడటం మొదలయినవి మీరు ఆహార విషయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు.

'జెలుసిల్', 'అర్బిటస్', 'బెలడోన్నా' మొదలైన మందులు వైద్య పరీక్ష తర్వాత వారి ఆదేశానుసారం వాడటం మంచిది.

వి పి కె. — గుంటూరు

నాకు చర్మము ఎప్పుడూ ఎండిపోయినట్లు ఉంటుంది. చిన్నచిన్న గీతలు పడి చూసేందుకు అసహ్యంగా ఉంటుంది. క్రీములు ఎన్ని వాడినా ప్రయోజనము కన్పించలేదు. చర్మము మెత్తబడి ... ఉండుటకు ఏమి చెయ్యాలి?

చర్మం ఎండినట్లు ఉండటం కొందరికి సహజంగాను, మరికొందరికి అనారోగ్యం వల్ల ఏర్పడుతుంది.

చర్మానికి కావలసినది ఆహారంలో తగినన్ని 'అమైనో యాసిడ్'లు ఉండటమే. ఇది ఏ కారణం వల్లనైనా లోపించడంవల్ల స్వభావంగా చర్మం ఎండినట్లు ఉంటుంది.

చర్మం మెత్తగా మెరుస్తూ ఉండడానికి చర్మంలోని కొన్ని గ్రంధులు ఉత్పత్తి చేసే 'సూనె' వంటి పదార్థాలే కారణం. ఈ గ్రంధులు సరిగా పనిచేయక పోవటంవల్ల కూడా చర్మం పొడిగా ఉంటుంది. ఆహారం విషయంలో తగిన శ్రద్ధ చూపటం, ఎక్కువగా పాలు, వెన్న తీసుకోవటం, ప్రతినిత్యం చర్మానికి వెన్న రాసుకుని స్నానం తర్వాత పెసర పిండితో రుద్దుకోవటం మంచిది.

వి ఎస్ గుంటూరు

మా అన్నయ్య కూతురికి 1 సం. నిండినది. పాప ఇంకా మెడ నిలపలేదు. దీనికి కారణమేమిటి?

1 సం. వయస్సు నిండినా కూడా మెడ నిలపలేక పోవటం, మెదడు యొక్క పెరుగుదల సరిగా లేకపోటాన్ని సూచిస్తుంది. ఇలా జరగడం ఏన్నో కారణాలవల్ల వాటిలో ముఖ్యముగా తల్లి గర్భంలో నుండి పుట్టబోయే సమయంలో ఏర్పడే అవాంతరాలు ప్రథమ స్థానం వహిస్తాయి.

కాల క్రమేపీ యీ పరిస్థితి కొంతవరకు మెరుగు పడడానికి అవకాశం ఉన్నది.

ఈ రోగం ఏర్పడడానికి, మూల కారణం మెదడులోని జీవ కణాలు (సెల్స్) ఆక్సిజన్ సరఫరా తాత్కాలికంగా గాని, నిరంతరంగాగాని నిలిచి పోవటం వల్ల—అవి పెరగడం నిలిచిపోయి తమ పనులను సక్రమంగా చేయలేని పరిస్థితిలో ఉంటాయి.

కె జి ర్ శ్రీకాకుళం

ఎండాకాలంలో మామిడి కాయలు తినడానికి గడ్డలు రావటానికి సంబంధం ఉందంటారు కదా ఇది ఎంత వరకు నిజం? దీనికి నివారణోపాయం ఏమిటి?

వాళ్లా విజ్ఞానవంతమైన ప్రశ్న వేశారు. ఏ కాయలైనా, పళ్లయినా పండడం అనేది కొన్ని స్వాభావిక పూర్వక సూక్ష్మ క్రిముల ద్వారా ప్రేరేపింపబడే 'ఎంజైమాటిక్' అంటే రసాయనిక మార్పులే కారణం. దీనినే డైజెస్టింగ్ లేక పండటం అంటారు. ఈ పండ్లను తినటం ద్వారా యీ క్రిములు మన శరీరంలో హానికర మైనవిగా ప్రవర్తించడం, మన శరీరంలో కూడ హానికర రసాయన చర్యలు ప్రేరేపింపబడటం వల్లనే. దీనికి నివారణ సాధనాలుగా వాడబడేవి యాంటీ బయాటిక్, ఇంజక్షన్లు మాత్రమే.

వి. ఎస్. ఎస్ — తిరుపతి

నా వయస్సు 18 సం. లు. నాకు అప్పుడప్పుడూ వీపులో యెడమవైపు నొప్పి వస్తుంది. ఊపిరి తీసేటప్పుడు గుండెల్లో నొప్పిగా ఉంటుంది. 'అనాల్జిన్' మొదలైన మాత్రలు వాడాను. కాని లాభం కన్పించలేదు.


ఆహా! జీవితం పరవశభరితం
ఆంప్రోతో మజా చేయండి
పుష్టికై మీరు కలవరపడ నవసరం లేదు.
ఆంప్రో గ్లూకోజ్ బిస్కట్లు మీకు కావలసినంత
ఉత్సాహాన్నిస్తాయి. పాలు, గోధుమ, పంచదార,
గ్లూకోజ్‌లతో తయారు చేసిన ఆంప్రోలో
శక్తి పుష్టి వున్నాయి
ఆంప్రో
గ్లూకోజ్ బిస్కట్లు
ప్రతి ప్యాక్‌లో పరిపూర్ణమైన స్నాక్
ampro
GLUCOSE
BISCUITS

ఛాతిలో నొప్పి రావడం తరచు జరుగటం వల్ల ఛాతీ భాగాన్ని 'ఎక్సరే' ('చెస్ట్') తీసి చూడటం మంచిది. దీనికి మీ అంతట మీరే వైద్యం చేయ ప్రయత్నించటం మంచిది కాదు. తగ్గటానికి మీరు వాడిన మాత్రలు పని చేయక పోవటమే ప్రత్యక్ష నిదర్శనం. 'డ్రై ప్లూరసీ' వల్ల గాని, వెన్నుపూసల అమరికలో ఏర్పడవలసిన మార్పులవల్ల గాని ఛాతీ నొప్పి రావచ్చును. ఊపిరి తీసే సమయంలో నొప్పి ఉండటం శ్వాస మండలంలోని రోగాలయిన ఊపిరి తిత్తుల, గాలి గొట్టాల గొట్టములు, ఊపిరితిత్తుల పై పొరలు మొదలైన వాటిలో వ్యాధిని సూచిస్తుంది. మీరు ఎక్సరే తీయించి, వైద్య సలహా పొందడం మంచిది.

—డా॥ కె. వెంకటేశ్వరరావు

(గత సంచిక తరువాయి)

శేషు

వేంయన్ లంకిపల్లి



ఠీవిగా గ్రామ్య భంగిమలో నడుస్తూ వుంది ఓ కాలేజి అమ్మాయి, రథానికి ఎదురుగా కోనేటి కట్టకు ఆవలివైపునున్న పెద్ద హోటలు వైపు. కదిలే పూలరెమ్మచుట్టూ 'ఘుమ్మ'ని తిరిగే తేనెటీగల్లా, ఏవేవో గుసగుసలతో, కొందరు అబ్బాయిలు వెంట నడుస్తున్నారు ఆ అమ్మాయికి చిన్నప్పుడు చెప్పుల కుట్టి కాళ్ళకు తొడిగాడు వీరముని. ఆమె చిన్న పాదాలు ముద్దు పెట్టుకోవాలని పించేటంత అందంగా వుండేవి. ఆమె ఎవరో కాదు వీరముని పుట్టి పెరిగిన వూరి పెద పెద్ద కూతురు. పేరుకు వూరికి పెద్ద. బుద్ధి పేదయింటి గడ్డిని మూటేసే రకం. పెద్ద మనిషి కూలికెళ్ళిన తన భార్య మానాభిమానాల్ని దోచుకోబోతుంటే తాను అడ్డుపడ్డాడు. అదే తను చేసిన పెద్ద తప్పు! భార్య అందంగా వుండటం మహా శాపం! అర్ధరాత్రివేళ పల్లె వదలి రావటానికికూడా అదే ముఖ్య కారణం. అక్కడ తండ్రి పెద్దరికం పేరుతో పేదల మానాభిమానాలతో గోబరాచులాడి దోచుకొంటున్నాడు. ఇక్కడ కూతురు బలిసిన నాగరికత పేరుతో ప్రేమను విందులు చేస్తూ వుంది. జీవితం విలాసాలకే అంకితంగా భావించే షోకుల అబ్బాయిలకు! వీరముని మనసు వికటంగా నవ్వి, నిట్టూర్చింది.

* * *

కోనేటి కట్ట కోలాహలంగా వుంది. రంగుల కాగితాల తోరణాలు, విద్యుద్దీపాలు, ఒక మూలగా ఉపన్యాస వేదిక, 'మైక్' సౌండ్‌— అంతా హడావిడిగా వుంది. చివరెవ రోమరి, జేబేలు! చెవులను బద్దలుకొట్టేస్తాయి. వీరముని పని ఆ రోజుకు ఆపి సామానంతా సంచి చుట్టిపెట్టాడు. పిల్లలకు కుతూహలంగా వుంది సందడి. మునెమ్మ రెండు చేతులతో ఇద్దరు పిల్లలను పట్టుకొని నిలుచుంది.

అది రాజకీయ బహిరంగసభ. ఎన్నికల ఉపన్యాసం రవ్వల తూటాల్లా విసుర్లు, చలోక్తులు, బూతులు! మరో నిషా మనిషి ఉపన్యాసం, క్షుద్రదేవత పూనకం లాంటి ఉద్ధృతం! నాలుకలుచాచే జ్వాలల్లాంటి ఎదురు ప్రశ్నలు. వీరమునికి అలాంటి ఉపన్యాసాలు పరిచయమే. వాటిని నమ్మటం కాగితం పడవచేసి దానిమీద కాలువ దాట వచ్చునని నమ్మటం కంటే భిన్నంగా ఉండదు. అంతలో ఈలలు, లారీ హార్న్‌లు, అరుపులు, ఆర్తనాదాలు, పరుగులు— అంతా పెద్ద గందరగోళం. గందరగోళం తగ్గి మామూలు పరిస్థితి నెలకొనేసరికి రాత్రి పదకొండు దాటింది. నిద్ర కౌగిలిలో ఒరిగిన పిల్లలను పడుకోబెట్టి, పొయ్యి రగిలించింది మునెమ్మ. అలాగే ఎన్నో రోజులు జరిగాయి ఎన్నికల రాజకీయసభలు, ఉపన్యాసాలు, మరెన్నో రోజులు నడిజాము దాటాకగాని పొయ్యి రగిలించటానికి వీలుపడ లేదు మునెమ్మకు. ఏది ఏమైనా రాజకీయ చైతన్యం వుంది ప్రజలలో. స్వాతంత్ర్యం వుంది. అందుకు నిదర్శనం ఈ సభలు, రభస, గందరగోళం!

* * *

వేసవి నిప్పులు చెరుగుతూ వుంది. వీరముని వంటి నుండి చెమట ధారలు కట్టి కారుతూ వుంది. చెప్పుల కుట్లు చకచక పడుతున్నాయి. ఎండ వడకు తట్టుకోలేక పిల్లలు మరింతగా రథం క్రిందకు చేరారు. అర్ధనగ్నంగా ఈతాకు చాపమీదపడి నిద్ర పోయారు. రథ చక్రాలు వడగాలిని, రేగే ధూళిని ఆపుతున్నాయి. రథం వేడిని వెళ్ళ గక్కుతూ వుంది. మునెమ్మ ముసుగు ముఖానికి అడ్డుపెట్టుకొని చెప్పుల ముందు కూచొని వుంది. నెల రోజులుగా ఆమె చెప్పుల బేరం చెప్తూ వుంది. బేరం బాగానే సాగుతూ వుంది. రోజుకు రెండు మూడు జతల చెప్పులు అమ్ముడు పోతున్నాయి.

రథానికి దగ్గరలో రంగసామి కొత్తగా పెట్టిన బంకకు ప్రారంభం చేశాడు. పూలు ఫలహారం పంచుతూ వీరముని దగ్గరకు వచ్చాడు. వీరమునిని చూసి మందహాసం చేశాడు. చేస్తున్న పని ఆపి వీరముని బెరుగ్గా చూశాడు. ఫలహారం అందుకొన్నాడు. వీరముని పిల్లలు కూడా నవ్వుతూ రంగసామిని చూశారు. కొబ్బరి ముక్కలు రుచి చూచారు. కోనేటిగట్టుకు పరుగులు తీసారు. ఎన్నోరోజుల పట్టణ జీవితంలో వారిని ఆప్యాయంగా చూసి, పలుకరించిన మొదటి వ్యక్తి రంగసామి. వీరమునికి పెను ఎడారిలో 'ఒయాసిస్సు'లా కనిపించాడు రంగసామి.

* * *

పన్నీరులాంటి కోనేటినీరు పచ్చగా గుడ్డ పట్టిపోయింది. నీటిలో కాలు పెట్టాలంటేనే భయంగా వుంది. కుళ్ళు వాసన గుప్పుమంటూ వుంది. ఇదివరకల్లా తెల్లవారేసరికి రోజూ వీరముని పిల్లలు స్నానం చేసేవారు, కోనేటిలో. చీకటి పడ్డాక మునెమ్మ ఒళ్ళు కడుక్కొనేది. కాని ఇప్పుడు నీటికి ఇబ్బంది వచ్చింది. పట్టణానికి దూరంగా పంపుపెట్టు బావి వెదుక్కున్నాడు వీరముని. తెల్లవారక ముందే పిల్లలను నిద్రలేపటం కష్టంగానే వుంది. కాని తప్పనిసరి. పిల్లలు తమ స్నానం చేసి కడివెడు నీటితో వచ్చేసరికి భార్య రథం చుట్టూ వూడ్చి శుభ్రంచేసి పెట్టేది.

వీరమునికి పట్టణంలో కూడ తను భార్యాబిడ్డలతో బ్రతుకవచ్చుననే నమ్మకం కలిగింది. అది శూన్యజీవితంలో ఒక వెలుగు రేఖ. సమాజం మీద తనలో పేరుకు పోయిన కసి కరిగింది. కాని పూర్తిగా పోలేదు.

ఓనాటి రేయి ఊరు సుఖనిద్రలో వుంది. విసుర్లుగాలి విర్రవీగుతూ వుంది. గుడ్డి కిరసను బుడ్డి గుటుక్కుమనేలా వుంది. మిట్టమధ్యాహ్నం నుండి చీకటి పడేవరకు

క్యూలో విలబడి ఖాళీ కిరసను సీసాతో తిరిగివచ్చాడు పెద్దకొడుకు వీరముని చేతిలోని ఆరెప్పరు ప్రరునదిగుతూ వుంది. బుడ్డి ఆరిపోక ముందే చెప్పులు పూర్తి చేయాలని చకచక కుడుతున్నాడు విజృంభించిన గాలికి దీపం రెప రెపలాడుతూ వుంటే రథప కం దాపుకు జరిపి పనిసంచి ఆపుగా పెట్టాడు ఎంత ప్రయత్నం చేసినా దీపం ఆరిపోక తప్పలేదు. రథచక్రాలమధ్య చీకటి చోటు చేసుకొంది వీధి కూడలిలో ట్యూబులైటు ఆరిపోతూ వెలుగుతూ కనిపించింది. వీరముని పని సంచితో ట్యూబులైటు దగ్గర చేరాడు. చీకటి వెలుగులమధ్య గంటసేపు నిర్విరామంగా పని చేశాడు. చెప్పులజోడు సరిగా అమరింది. పని పూర్తి చేశావన్న సంతోషంతో, ఉల్లాసంతో రథ చక్రాలమధ్య చేరాడు అంతా చీకటి చీకటిని చీల్చుకొంటూ వెలతురు తళుక్కుమని మాయమయ్యింది. మెరుపులాంటి వెలుతురులో భార్య ముఖం చూశాడు నవ్వుతున్న భార్య పెదాలను ముద్దు పెట్టుకొన్నాడు

* * *

ఉన్నట్టుండి వీరముని పెద్ద పిల్లవాడికి జబ్బు చేసింది మూడు రోజులుగ వాడిని హాస్పిటల్కు తీసికెళ్తూ వుంది మునెమ్మ రోజు రోజుకూ జ్వరం హెచ్చుతూ వుందే కాని తగ్గలేదు. ఆ ఆలోచనలతో చేయి తడబడుతూ వుంది వీరమునికి పనిలో

తేరు

శబ్దం రావటంలేదు రథ చక్రాల నీడ తూర్పుకు వాటాలింది ఆస్పత్రి నుండి ఎప్పుడో రావలసిన తల్లీ, బిడ్డ రాలేదు. వీరముని ఆదుర్దా ఎక్కువయింది మనసు వికల మయింది. పని ఆగిపోయింది అనుకోకుండానే ఆరె క్రింద పడింది, చేతిలో నుండి ఎదురుగా దీనవదనంతో భార్య! గుండె కాలిపోతున్నట్లుంది వీరమునికి. 'ఏమయింది?' అని అడగాలనుకొన్నాడు. కాని మాట బయటకు రాలేదు.

"ఆస్పత్రిలో చేర్చారు." అన్నది దుఃఖాన్ని ఆపుకొంటూ మునెమ్మ. ఆస్పత్రి వివరాలడిగి తెలసుకొన్నాడు. పని సంచి సర్ది, పైసాలు లెక్క పెట్టి, సత్తు గ్లాసుతో బయలుదేరాడు. దారిలో రొట్టె కొన్నాడు గ్లాసునిండా పాలు కొన్నాడు. పాలు తొణకకుండా నెమ్మదిగా హాస్పిటల్ వైపు నడిచాడు. హాస్పిటలు గేటు దగ్గర జవాను కాలు అడ్డుపెట్టాడు. డాబుసరి మనుషులు వస్తున్నారు, పోతున్నారు దీనంగా చూశాడు వీరముని. జవాను ధీమాగా బిగుసుక పోయాడు. వీరముని ఒడివిప్పాడు. మిగిలిన పైసలు చేయి దాటాయి. జవాను కాలు అడ్డు తొలగింది. గేటు దాటాడు వీరముని.

పెద్ద డాక్టరు, డాక్టర్లు కాబోయే పిల్ల డాక్టర్లు పిల్లవాడి దగ్గర కొచ్చారు. కొండంత ఆశతో ఎగురు చూశాడు వీరముని. పెద్ద డాక్టరు పిల్లవాడి నాడి చూశాడు. కను రెప్పలు తెరచి చూశాడు ఏదో చెప్పాడు ఒక పిల్ల డాక్టరు కేసుషీటు మీద ఏదో వ్రాశాడు. మరో రోగి దగ్గర కెళ్ళారు, డాక్టర్లు. వారిని వెంబడించాడు చేతులు కట్టుకొన్న వీరముని, అయోమయంగా, దీనంగా. పెద్ద డాక్టరు వీరముని వైపు కోపంగా చూశాడు వీరముని తల దించుకొన్నాడు డాక్టరు పాదాలు కన్పించాయి. నిరాశగా పిల్లవాడి దగ్గర కెళ్ళి మంచం మీద తల ఆని కూచున్నాడు పిల్లవాడిలో చలనం లేదు, స్మారకం లేదు. నర్సు నోరు తెరిపించి గుక్కెడు మందు పోసింది. వీరముని పాలు త్రాగించటానికి ప్రయత్నించాడు పాలు గొంతులోకి పోలేదు. వీరమునిలో దుఃఖం ఉప్పెనలా పెల్లుబికింది. నిరాశా రూపంలా మంచం ప్రక్కన కూచున్నాడు


ప్రొద్దుపోతూవుంది. భార్య రెండోపిల్లవాడితో వచ్చింది తిండిమాట గుర్తు చేసింది యాంత్రికంగా రథం దగ్గర చేరాడు వీరముని. రెండు కుక్కలు వంట చేసిన మట్టిపాత్రతో పడుకొంటున్నాయి. కళ్ళకు నీళ్ళు వేసుకొని రాత్రి అంతా చెప్పులు కుట్టాడు వీరముని. తంటాలు పడి ఎలాగో డాక్టరు యిల్లు కనిపెట్టాడు. తెల్లవారేసరికి ఎదురుపడ్డ వీరముని ముఖం చూసి ముఖం చిట్లించాడు డాక్టరు. వీరముని చెప్పులజోడు డాక్టరు పాదాల దగ్గర పెట్టి చేతులు జోడించాడు జోడు డాక్టరు పాదాలకు అమరినట్లు సరిపోయింది! రెండో రోజుకు పిల్లవాడి జబ్బు నయమయింది. హస్పిటల్ నుండి వచ్చాడు, నవ్వుముఖంతో పిల్లవాడు.

* * *

అసురసంధ్య

గుడిగోపురం మీద పావురాలు గూళ్ళు వెదుక్కుంటూ రెపరెపలాడుతున్నాయి. గోపురంమీద ఒంటిదీపం గుడ్డిగా వెలుగుతూ వుంది, శ్రమజీవిలో ఆశాజ్యోతిలా వైరాగి పెద్దగా గొంతెత్తి పాడుతూ గుడివైపు నడుస్తున్నాడు.

"ధర్మార్థకామ మోక్షాలు జీవా!
అవి జీవిత రథానికి నాలుగు చక్రాలు జీవా!"



వీరముని బైరాగిని చూశాడు. ఆపాద మస్తకం కాషాయవస్త్రం. చిన్నప్పుడూ తనూ యిలాగే గట్టిగ చదివేవాడు పద్యాలు. వాటి అర్థం ఏమిటో అంతు తెలియదు. గోతంపట్టా దులిపాడ వారంరోజులుగా

వీరముని మదిలో ఏదో పురుగు మెదలుతున్నట్లే ఆలోచన మెదులుతూ వుంది. రంగసామి బంకుముందుగా వెళ్ళి నిలబడి మెల్లగా నవ్వాడు.

"ఏం, వీరముని! చిన్మయానందంలో వున్నావు" వెటకరించాడు రంగసామి. వీలా చెప్పాలో తెలియలేదు. మదిలో మెదిలే పురుగును వీలా బయట పెట్టాలో తోచలేదు. నవ్వుతో ఎలుకరించాడు రంగసామి.

"కొంతడబ్బు వుంది"



తేరు

"పిల్చేచోటే లేదంటావు? ఇలా తీసుకరా..." కొంత సందేహించాడు వీరముని. సందిగ్ధావస్థలో పడ్డాడు సలహా ఏదైనా చెప్తాడనుకొంటే డబ్బే ఇమ్మంటున్నాడు రంగసామి! సందేహం ముఖంలో ప్రస్ఫుటం కాకముందే యాంత్రికంగా చిల్లరమూట రంగసామి ముందుంచాడు. రంగసామి లెక్క పెట్టాడు అరవై రూపాయలు, ముప్పై పైసలు మొత్తం.

"సరే ఇకవెళ్ళు, నీ డబ్బు భద్రంగా వుంటుది." వీరమునికి నమ్మకం కుదరక తప్పిందికాదు. తరువాత రోజుకు రెండు రూపాయల చొప్పున రంగసామి చేతికిచ్చాడు.

* * *

పన్నీటి కోనేరు ఎండిపోయింది ఎంత మంది కడిగిన మురికో మరి పేరుకపోయింది. కోనేటిలో మట్టి పేటలు పారింది. పర్యవసాన దశలో దుర్మార్గుని వదనం పీల్చిన పాపచింతనలా వుంది. వీరముని, పిల్లలు కోనేటిలోకి దిగారు. బురద మట్టితో బొమ్మలు చేశారు. బొమ్మలు నిలవలేదు. అవయవాలు సవ్యంగా అతకని బొమ్మలు చేసి చేసి విసిగిపోయారు. చేతులు, వళ్ళంతా బురద మిగిలింది. బురద కడిగి బట్టలు మార్చింది మునెమ్మ.

ప్రొద్దు గ్రుంకినా పగలి వేడి తగ్గలేదు. గాలి సమ్మె చేసింది. గడియ కొక మారు కడుపున పోసిన నీరు పొంగులా బయట పడుతూ వుంది. వీరముని క్రొత్త నమూనా చెప్పులు కుడుతున్నాడు.

కోనేటికట్ట జనంతో కిటకిట లాడుతూ వుంది. పట్టు పీతాంబరాలు, పూల నగాలల మధ్య ఉత్సవ విగ్రహంలా స్వామిజి గీతోపన్యాసం కొండ నాగులా సాగుతూ వుంది.

"చాతుర్వర్ణ్యం గుణకర్మ విభాగ..."

స్వామిజీ కంఠస్వరానికి మైకు మరింత గంభీరతను చేకూర్చింది. జన సందోహం ఎక్కువయింది. మునెమ్మ పొయ్యి రగిలించటానికి సందు సగలేదు. వీరముని దూరంగా పిల్లలతో నిలబడ్డాడు. పిల్లలు స్వామీజీని మింగేసేలా, వింత జంతువును చూసినట్లు చూస్తున్నారు స్వామిజీ ఉపన్యాసం అంతిమ స్థాయిలో అఖండంగా సాగుతూ వుంది.

"మన సమాజం రథం లాంటిది. నాలుగు రథ చక్రాల మీద సురక్షితంగా వుంది. ఆ చక్రాలు ఏమిటి? నాలుగు వర్ణాలు. వర్ణాలంటే రంగులు కావు. ప్రవృత్తి గుణం ఆధారంగా నాలుగు విభాగాలుగా విభజింపబడిన కులాలు. కులాలు అంటే ఏమిటి? ఇప్పుడున్న కులాలకు వర్ణాలు వేరు. నేను మనవి చేస్తున్నవి రాజకీయ కులాలు కావు రాజకీయ కులాలు వేరు రాజకీయాలలో కులాలు పుట్టుకొన్నాయి, పెరుగుతున్నాయి. కులాల మీదనే రాజకీయం నడుస్తూ వుంది..."

కరతాళధ్వనుల మధ్య స్వామీజీ ఉపన్యాసం ఎడారిలో సాగిన నీటి వాగులా ఆగిపోయింది వీరముని నవ్వుకున్నాడు తనలో. కొండవాగు దారివేరు కొండవాగుతో కోనేరు పొంగేనా? కోనేరు పారేనా?

★ ★ ★

"వీరమునీ!"

రంగసామి పిలుపువిని, పనిఆపి వెళ్ళాడు వీరముని.

"బాబా!"

"చాపక్రిందకు నీరొస్తుంటే నిమ్మకు నీరెత్తినట్టున్నావు!"

"ఏమిటిబాబా!"

"పాతికేళ్ళుగా మూలబడ్డ రథం కదలబోతూ వుంది."

వీరముని గుండె గుభేలుమన్నది.

"గుండె జారిపోనీకు. ఇంకొక నెలకుగాని రథం కదలదు. ఇంతలోపల గూడు చక్కబెట్టుకో... ఎన్నిరోజులు రథచక్రాల మధ్య సంసారం?"

వీరముని అయోమయంలో అలాగే నిలబడి పోయాడు.

"ఆఁ. ఇంతలోపల మంచి చెప్పులజత ఒకటి కుట్టిపెట్టు."

వీరముని అయోమయం నుండి తేరుకొన్నాడు. మెల్లగా రథంవైపు నడిచాడు. ఏంచేయటానికి తోచలేదు. ఎన్నిరోజులు రథచక్రాలమధ్య సంసారం? ఇదే ఇదే అదే మాట మనసులో ప్రతిధ్వనిస్తూ వుంది.

రెండు మూడువారాలు పట్టణ పొలిమేరలన్నీ గాలించాడు, పూరిగుడిసెకు సెంటు స్థలం దొరుకుతుందేమోనని. నిరాశ పేరుకొన్నదే కాని పూరిగుడిసెకు నేల అందుబాటులో లేదు. తిరిగిన చోటన్నీ ప్రదక్షిణ ప్రారంభించాడు, అదేపగటిపనిగ. రాత్రిళ్ళు చెప్పులపని మందకొడిగా సాగింది. నిస్పృహ దయ్యంలా ఆవులిస్తూ వుంది.

ఉదయం పదిగంటల సమయంలో ఊరికి దక్షిణంగా మైలు దూరంలో మడి చేతులు కట్టుకొని ఒళ్ళు కప్పుకొన్న కొంత మంది పేదలు, ఆఫీసర్లు కన్పడ్డారు. జిల్లా కలెక్టరు నివేశస్థలాల పంపిణీకి తనిఖీ చేస్తున్నాడని తెలిసి, చేతులు జోడించి తన పరిస్థితి విన్నవించు కొన్నాడు వీరముని. వారం తిరక్కముందే ఆరుసెంట్ల నేల పట్టాకాగితం అందుకొన్నాడు వీరముని పెన్నిధి దొరికినట్టు ఆనందించాడు నాలుగు రోజులకు వీరముని తాటాకు గుడిసె కుక్కగొడుగులా లేచింది. రథచక్రాలమధ్య నుండి సంసారం తరలించాడు మూగ బాధతో. ఆ పూరిగుడిసె విశాల పర్ణశాలలా, కైలాసగిరిలా తోచింది వీరమునికి!

కొత్తచెప్పుల జత చేతి సంచిలో పెట్టుకొని, పెద్దకొడుకుతో బయలుదేరాడు వీరముని పట్టణంవైపు. నీరెండ నులి వెచ్చగా వుంది. పిల్లవాడిని బడిలో వదలిపెట్టి కోనేటి కట్టవైపు నడిచాడు. అప్పటికే అక్కడ చాలమంది జనం చేరారు తేరు అలంకరణ కనుల పండువుగా వుంది రథానికి పెద్ద పెద్ద మోకులు కట్టి లాగటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కాని, కొండంత తేరు కదలలేదు.

వీరముని కొత్తచెప్పుల జోడు రంగసామి ముందుంచాడు రంగసామి పాదాలకు తొడిగి చూశాడు. చెప్పులు సరిగా సరిపోయాయి కాళ్ళకు.

"ఏమిటి నా కోసం కుట్టావా జోడు!" రంగసామి మందహాసంతో అడిగాడు. యాంత్రికంగా తల వూపాడు వీరముని అతని చూపు అంతా తేరు మీదనే వుంది. జేబు నుండి ఏవోకాగితాలు బయటకి తీశాడు రంగసామి

"వీరమునీ! నా దగ్గర కూడబెట్టిన డబ్బుతో నా బంకు ప్రక్కనే నీకు చెప్పుల బంకు కుదిర్చే ఏర్పాటు చేశాను. నీ వ్యాపారం బాగా సాగాలంటే మరికొంత డబ్బు కావాలి ఇది బ్యాంకు సహాయానికి దరఖాస్తు. ఇక్కడ సంతకం పెట్టు." వీరముని సంతకం చేశాడు, అక్షరాలను గుర్తు చేసికొంటూ.

తేరు

వీరమునిలో ఏదో వ్యక్తంకాని చేతనా నాడి కదలుతూ వుంది ఉత్సాహంగా చెప్పుక పోతున్నాడు రంగసామి

"ఏమిటలా చూస్తున్నావు? ఈ చెప్పుల జత నకోసం కాదు, బ్యాంకు ఏజంటుకు చూపటానికి, నీ పవిత్రతనానికి నిదర్శనం ఈ చెప్పులు అంతో, ఇంతో ఖర్చు యినా, బ్యాంకు నుండి ఆర్థిక సహాయం తప్పక అందుతుంది"

వీరముని మనసు చేతనా భావనతో ఊయల వూగుతూ వుంది అతని హృదయం అంతా తేరు రూపం ఆవరించుకొంది, గూడులేని గువ్వలకు గుడి గోపురంలా నీడ కల్పిన రథం!

రంగసామి ఉద్వేగంతో తూలిపోతున్నాడు

"చూడు వీరమునీ! అది కొయ్య రథం! మనిషి జీవిత రథం అంతకంటే గొప్పది గుండెబలం, బుద్ధిబలం, పవిత్రతనం, పరిశ్రమ ఈ నాలుగు చక్రాల మీద జీవితరథం నడవాలి మట్టిలోపుట్టి మట్టిలో పెరిగినా ఈ నాలుగు చక్రాల్ని సమకూర్చుకో గలిగితే మనిషి మాణిక్య మవుతాడు మణి, మాణిక్యాలమధ్య పుట్టి పెరిగినా, ఇవి లేని మనిషి మసి బొగ్గు"


వీరమునికి రంగసామి మాటలు సరిగా అర్థం కాలేదు ఆడ, మగ, పిల్లలు, పెద్దలు, సిల్కు జుబ్బాలు, గళ్ళ లుంగీలు— అందరూ రథాన్ని లాగుతున్నారు వీరముని చేయి కలిపాడు రథ చక్రాలు మెల్లగా కదిలాయి, తేరు ముందుకు సాగింది

(అయిపోయింది)

ఆశ...

ఆశ
ఛత్రమై
కన్నీళ్ళ నుండి, భయం నుండి
కోరుకున్నవే అసమర్థత నుండి
నిన్ను రక్షిస్తుంది—
ఆశ
నీ తల మీద కూచుండి
నీ గుర్రానికి కళ్లెం వేసి
ఊరేగుతూ
నీ జీవితం సొక్కాకుండా చేస్తుంది —
ఏ ఆశైతే
ఉచ్ఛ్వాసమై నీకు ప్రాణం పోస్తుందో,
ఆ ఆశే
'సైనైడ్' అయి
నీ ప్రాణం తీస్తుంది కూడా—

—నందిని సిధారెడ్డి




సైన్సులో సరదాలు

మంటలో చల్లదనం

కొవ్వొత్తి వెలుగుతున్నప్పుడు, దాని మంట యొక్క మధ్య భాగంలో చల్లగా ఉంటుందని చెప్తే, బహుశా మీరు నమ్మరు. మంటలో వేలు పెట్టి చూస్తే చుర్రు మంటుందే తప్ప ఆ చల్లదనం తెలియదు. అది తెలుసుకోవాలంటే ఓ పద్ధతి వుంది.

కొవ్వొత్తిలో కొవ్వు సరాసరి మండుతుందని చాలామంది అనుకుంటూ ఉంటారు. కాని, అది తప్పు. నిజానికి కొవ్వు ఆవిరి అయి, ఆ ఆవిరి మండుతుంది. కొవ్వు ఆవిరి అవడానికి వేడి కావాలి. అగ్గిపుల్ల గీసి కొవ్వొత్తిని వెలిగించగానే, వత్తి అంటుకుంటుంది. ఆ వేడికి దగ్గరలో ఉన్న కొవ్వు కరుగుతుంది. కరిగిన కొవ్వు వత్తి తాలూకు పోగుల లోనుంచి కేశిక్రియ (Capillary action) వల్ల పైకిలేస్తుంది. ఆ కరిగిన కొవ్వు ఆవిరి అవుతుంది, నీళ్ళు మరిగి ఆవిరి అయినట్లే, ఈ ఆవిరి గాలి లోని ఆక్సిజన్‌తో కలిసి మండుతుంది. కొవ్వొత్తి వెలగడానికి ఇంత తతంగం ఉంది.




వత్తికీ, మంటకీ మధ్య కొద్దిగా నల్లని ఖాళీస్థలం ఉండడం మీరు గమనించే ఉంటారు. ఈ స్థలంలో పైకి లేస్తున్న కొవ్వు ఆవిరి మాత్రమే ఉంటుంది. ఆక్సిజన్ లేక ఆ ఆవిరి మండడం లేదు. ఆ ఆవిరి విస్తరించి, గాలిలోని ఆక్సిజన్‌తో కలిసి మండిన తరువాతనే మనకి మంట కనిపిస్తుంది. మంట వెలుపలి భాగాన ఆక్సిజన్ పుష్కలంగా లభించడంచేత కొవ్వు ఆవిరి అంతా సంపూర్ణంగా మండుతుంది. కాని మంట లోపలి భాగంలో తగినంత ఆక్సిజన్ లభించక పోవడంచేత ఆవిరి పూర్తిగా తగులబడక, కొంత మిగిలిపోతుంది. అలా తగులబడని ఆవిరే మసిరూపంలో బయటికి వస్తుంది. మంట మధ్యలో కొవ్వు ఆవిరి పూర్తిగా దహనం కాకపోవడం చేత అక్కడ వేడి కాస్త తక్కువ. (మంట వెలపలి భాగంతో పోలిస్తే మంట మధ్యలో వేడి తక్కువ అనే కాని, అక్కడ బొత్తిగా చల్లగా ఉంటుందని నా ఉద్దేశం కాదు.)

ఈ విషయాన్ని ప్రత్యక్షంగా చూడదలుచుకుంటే ఒక అగ్గిపుల్లని కొవ్వొత్తి మంటలో ఒక్క క్షణం వుంచి, తీసేసి చూడండి.

అగ్గి రెండుచోట్ల బాగా కాలినట్లు, మధ్యలో కాలకుండా మిగిలిపోయినట్లు కనిపిస్తుంది. మంట వెలపలి అంచులు తగిలిన చోట అగ్గిపుల్ల బాగా కాలింది. మంట మధ్యలో ఉన్న భాగం కాలకుండా మిగిలిపోయింది.

ఇదే విషయాన్ని మరోలా కూడా చూడవచ్చు. పాత పోస్టుకార్డు తీసుకుని, చటుక్కున వత్తికి పావు అంగుళం ఎత్తులో పెట్టి, ఒక్క క్షణం ఉంచి, తీసేసిచూడు. కార్డుముక్కమీద నల్లగా కాలిన వలయమూ, ఆ వలయం మధ్యలో కాలకుండా మిగిలిపోయిన స్థలమూ కనిపిస్తాయి.

—డా॥ మహీధర నళినీమోహన్



ఉత్తమ కృషి :

స్త్రీలలో నవచైతన్యం, సమ్యగ్దృష్టి కలిగించడానికి కృషి చేస్తున్న జాలీ ఫ్రెండ్స్ అసోసియేషన్ మహిళా విభాగం ఆరవ వార్షికోత్సవం ఫిబ్రవరి 4వ తేదీన ఆంధ్రాబ్యాంకి పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ కె. వి. భాస్కరరావు అధ్యక్షతన త్యాగరాయ గానసభహాలులో వైభవోపేతంగా జరిగింది. ప్రారంభోత్సవం జరిపిన శ్రీ తిరుమల రామచంద్ర, ముఖ్య అతిథిగా వచ్చిన ఆచార్యులు శ్రీ టి. స్వామి గినాచారి, పత్రికల్లో సిసిహాల్డ్ న్యూస్ ఎడిటర్ శ్రీ సి. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి, అడ్వకేట్ బి. కిషన్, ఆంధ్రభూమి న్యూస్ ఎడిటర్ శ్రీ జి. ఎస్. వరదాచారి, హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఉపన్యాసకురాలు డాక్టర్ ఆనందారామం సంస్థ కృషిని ప్రశంసించారు. స్త్రీలే నిర్వహించిన 'పెండ్లి చూపులు' నాటిక ప్రదర్శనం, భరతనాట్య ప్రదర్శనం, నాటిక ప్రదర్శనం జరిగాయి. ప్రారంభంలో సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ వాసా ప్రభావతి శాస్త్రి స్వాగతం చెప్పారు. చివరకు కుమారి లక్ష్మీ శ్రీరంగమ్మ వందన సమర్పణ చేశారు. చలన చిత్ర హాస్యనటుడు శ్రీ మాడా బహుమతులు పంచిపెట్టారు.

శేషేంద్ర కవీంద్రునికి కొత్త పదవి :

సుప్రసిద్ధ కవి విమర్శకుడు, పరిపాలన ధురీణుడు శ్రీ గుంటూరి శేషేంద్రశర్మను శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సమ్మానిత ప్రాధ్యాపకుడుగా (గౌరవ విజిటింగ్ ప్రొఫెసర్‌గా) రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆయన తెలుగు విభాగంలోని పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు, పరిశోధకులకు [illegible] సభ్యులకు అవసరమైన వివిధ సాహిత్య విషయాలు ఉపన్యసిస్తారు. శేషేంద్రశర్మ ప్రపంచసాహిత్యాన్ని సమాలంకషంగా అధ్యయనం చేసినవారు, అలంకార శాస్త్ర విషయంలో కొత్త సిద్ధాంతాలు భావాలు కలవారు. నిరంతర పరిశోధన పరాయణులు. విద్యార్థులు అపారంగా ప్రయోజనాలు పొందుతారని ఆశిస్తున్నాను. గొప్పసాహిత్యవేత్తను ఈ పదవికి నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు.

హైదరాబాద్ నోట్‌బుక్

సరోజినీ నాయుడు శతజయంతి ప్రారంభం:

తెలుగుగడ్డపై పుట్టి, తెలుగు వాడి ఇంటిని మెట్టి తెలుగు జీవిత వైభవంతో పాటు భారత వైభవాన్ని కవితతో ప్రపంచానికి చాటిన స్వాతంత్ర్య సేనాని శ్రీమతి సరోజినీనాయుడు శతజయంత్యుత్సవాలు ఫిబ్రవరి 13న ప్రారంభమయ్యాయి. శ్రీమతి సరోజిని కవితలో భారత కోకిల, సంఘంలో అగ్రగామిని అయిన సంఘ సంస్కర్త్రి, పరిపాలనలో పరిణత. ఆమె నివాసమున్న ప్రస్తుతం హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ సీటుగా అయిన గోల్డెన్ థ్రెషోల్డ్‌లో ఫిబ్రవరి 13న తేదీ సాయంకాలం జరిగిన ఉత్సవానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఈ ఉత్సవ నిర్వహణలో ప్రజలు సహకరించాలన్నారు. సరోజినీనాయుడు భారత కోకిలగానే కాక, రాబోయే తరాలకు మార్గదర్శకురాలుగా, మహిళల హక్కుల కోసం పోరాడిన యోధురాలుగా నిలిచిపోతారని ముఖ్యాతిథి గవర్నర్ శ్రీ అబ్రహం అన్నారు. ఆమె జీవితాన్ని ఒక సందేశంగా గ్రహించి దేశం నలుమూలలా యువత వ్యాపింప జేయాలని మాజీ గవర్నర్ శ్రీ అక్బర్ అలీ ఖాన్ కోరారు. సమాచార శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎ. ఆర్. బాజీ ప్రారంభంలో స్వాగతం చెప్పారు.

సరోజినీనాయుడు శతజయంతి సంఘం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన సభలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ప్రముఖ చిత్రకారుడు శ్రీ వడ్డమాని మధుసూదనరావు రచించిన సరోజిని చిత్రపటాన్ని విద్యామంత్రి శ్రీ బసం వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. దానిని సాహిత్య అకాడెమీ కార్యాలయంలో అలంకరించడానికి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వీకరించారు. ముఖ్య అతిథి శ్రీ అబ్రహాం ప్రసంగిస్తూ, ఆమె కవయిత్రి, ఆమె వ్యక్తిత్వం గొప్పదన్నారు. ఆమె కవితా విశేషాలను గురించి డాక్టర్ సి. నారాయణరెడ్డి, డాక్టర్ పి. వి. రాజ్యలక్ష్మి ప్రసంగించారు. శ్రీ కోకా రాఘవరావు సందేశాలు వినిపించారు. శ్రీమతి లక్ష్మీరమణ ప్రసంగించారు. ప్రారంభంలో శతజయంత్యుత్సవ సంఘాధ్యక్షుడు శ్రీ కె. వి. గోపాలస్వామి స్వాగతవచనాలు పలికారు. కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. మూర్తి ధన్యవాదాలతో ప్రారంభోత్సవం సమాప్తమైన పిదప నృత్య కళా ప్రవీణ శ్రీమతి సుమతి కౌశల్ శిష్యురాలు కుమారి శైలజ నృత్యం ప్రదర్శించింది.

ముఖ్యమంత్రి సూచన :

'ఐక్యరాజ్య సమితి మహిళా దశాబ్దంలో స్త్రీల పురోభివృద్ధి' అనే రాష్ట్రస్థాయి సదస్సును, దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ సాంకేతిక మహిళా శిక్షణ సంస్థకు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఫిబ్రవరి 7వ తేదీన ప్రారంభిస్తూ, అన్నిటిలో పురుషులతో పాటు స్త్రీలకు కూడా సమానహక్కు కల్పించడానికి హిందూకోడ్‌ను సవరించాలని సూచించారు. మిలిటరీ పోలీసు, ఐ. ఏ. ఎస్. శాఖలలో మహిళలు విశేషంగా చేరాలని ఆయన కోరారు. సదస్సు చేసే సూచనలను ప్రభుత్వం అమలుపరుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

హైదరాబాద్ నోట్ బుక్

ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజిపై దాడి :

నగరంలోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి (ప్రాంతీయ ఉపాధి కల్పనా కేంద్రం)లో అవక తవకలు జరుగుతున్నవని, దళార్లు ఉద్యోగార్థులను మోసం చేసి లంచాలు లాగుతున్నారని విపరీతంగా వస్తున్న ఫిర్యాదులపై దర్యాప్తునకు కార్మికశాఖామంత్రి శ్రీ జి. వెంకటస్వామి ఫిబ్రవరి 5వ తేదీన ఆదేశించారు. ఇద్దరు సభ్యులున్న కమిషన్‌ను కూడ ప్రభుత్వం నియమించింది. మంత్రి శ్రీ వెంకటస్వామి, ఉపాధి కల్పనాశాఖ డైరెక్టర్ శ్రీ బి. ఎస్. వ్యాఘ్రే కొందరు పత్రికా ప్రతినిధులతో సహా హఠాత్తుగా దాడి చేసినందువల్ల అవకతవకలు బయటపడ్డాయి. ఆ మీదట విచారణకు సంఘం నియమితమయింది. విచారణ కమిషన్‌లో ఉపాధికల్పనాశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. మోహన్‌రావు, సహాయ కార్యదర్శి శ్రీ విష్ణుమూర్తి సభ్యులుగా ఉంటారు.

ఇకెబానా పుష్పాలంకరణ :

పూవులంటే ఎవరికైనా ఇష్టమే. చిన్న పిల్లల లాగే మురిపించే పూవులను ఎవరైనా ముద్దు పెట్టుకోవాలనుకుంటారు. కాని, ఈ ఇష్టానిష్టాలలో భేదం వుంది. పక్కింటి పూవులను కోసుకొని ముడుచుకోడం, ఒకరి మనస్తత్వం. తేనె, తమ ఇంటి పూవులనే చూస్తూ మురిసిపోవడం మరొకరి మనస్తత్వం. ఇలాటిదే ఇకెబానా (జపాన్) పద్ధతి. జపాన్‌లో పూవులను ఆకులు కొమ్మలతోసహా అలంకరించడాన్ని ఇకెబానా అంటారు. ఈ పద్ధతి శిక్షణకు జపానులో "ఓహారా" అనే పాఠశాల కూడ వుంది. ఈ పాఠశాలలో శిక్షణ పొందిన శ్రీమతి వీణా అనంతనారాయణ, మరికొందరు మహిళలు ఫిబ్రవరి 9వ తేదీన జూబిలీహాలులో ఏర్పాటు చేసిన ఇకెబానా ప్రదర్శనను రాష్ట్ర గవర్నరు శ్రీ అబ్రహాం ఆవిష్కరించారు. కాళిదాసు ఋతుసంహారంలోని ఋతు వర్ణనను అనుసరించి పుష్పాలంకరణ జరిపి మహిళలు సంస్కృతి ప్రేమను, గౌరవాన్ని చాటారు.

గొప్ప ప్రదర్శనం "లావొక్కింతయు లేదు"

ప్రపంచంలో దోపిడి మత్స్య న్యాయంగా వుండనే వుంది. న్యాయం జరుగదు. న్యాయ సూత్రాలకు న్యాయమూర్తులు వ్యాఖ్యానాలు చేస్తూ, బాధితులను మరింతగా బాధిస్తారు. ఈ సత్యాన్ని విశ్వవిఖ్యాత నాటక రచయిత బెర్టోల్ట్ బ్రెహ్ట్ రచించిన 'ఎక్సెప్షన్ అండ్ ది రూల్' అనే నాటకానికి "లావొక్కింతయులేదు" శ్రీ డి. ప్రభాకర్ ఆంధ్రానువాదం గొప్పగా చిత్రించింది. దీనిలో ఒక వర్తకుడు అందరికంటే ముందుగా ఒక స్థలానికి వెళ్లి భూములుకొని ధనవంతుడవుదామని కూలీతో సామాన్లు మోయించుకొని పోయి, ఒక దశలో అతడు నీళ్లివ్వగా, అనుమానించి చంపివేస్తాడు. ఆ కూలీ భార్యకు న్యాయం జరుగదు. కూలీగా శ్రీ గరిమెళ్ల రామమూర్తి, వర్తకుడుగా శ్రీ చాట్ల శ్రీరాములు గొప్పగా నటించారు. తక్కినవారు ఎవరికీ తీసిపోలేదు. ప్రదర్శనలో సహజత్వం, అద్భుతం.

ఉపశ్రుతి :

"ఏమిటిసార్, ఇంత గొప్ప అధికారులు మీకు మీకు టెలిఫోన్ లేకపోవడమేమిటి?" అని అడిగాను, ఒక పెద్ద అధికారిని ఆమధ్య. "అయ్యో, ఏమని చెప్ప మన్నారు? నా టెలిఫోను నెంబరులో 786 సంఖ్యలు వరుసగా వున్నవి. అది ఒక వర్గంవారికి చాల శుభదాయకములట. ఆ వర్గంవారెవరో కోరితే, టెలిఫోన్ శాఖవారు— ఇలాటి విషయాలలో దయామయులు గదా— వారికి కేటాయించారట!" అన్నారు ఆయన. 'అదేమిటిసార్? మీది లాగి మరొకరికి ఇవ్వడమేమిటి?' అన్నాను. "ఇది మతాతీత ప్రభుత్వం కదండీ?" అన్నారు పక్కనవున్నవారు. "అయితే మనది చాదస్తమంటారా, వారికీ చాదస్తాలున్నాయన్న మాట." అన్నారు మరొకరు జిజ్ఞాసతో. "అయ్యా ఎవరిపిచ్చి వారికి ఆనందం!" అన్నారు ఇంకొకరు

—తిరుమల రామచంద్ర

Printed and Published by S Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar Vijayawada-3 Editor S Radhakrishna



"ప్రియబాంధవి" లో
ఒక దృశ్యం.



కళాప్రపూర్ణ యన్.టి.రామారావు సమర్పించు

శ్రీ భాస్కర చిత్ర వారి

మావారి మంచితనం

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత: ఎ.పుండరీకాక్షయ్య దర్శకత్వం: బి.ఎ.సుబ్బారావు

అన్నపూర్ణ JAGAPATHI